మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 76 10 మంగళవారం, ఫిబ్రవరి 2026 పేజీలు :12 వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

### హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో
# అగ్రగామిగా నిలుపుతా
## - 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
## - మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ ఫిబ్రవరి 09 నేషనలిస్ట్ వాయిస్**

సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ సాక్షిగా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచార చివరి సభలో మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా చేశారు. 75 సంవత్సరాల చరిత్రలో మొదటిసారి మంత్రి పదవి హుస్నాబాద్ కి వచ్చింది.హుస్నాబాద్

మిగతా 2లో



### ఏయ్ ఒవైసీ
# కరీంనగర్ నా అడ్డా

- కరీంనగర్ కార్పొరేషన్ పై ఎగిరేది కాషాయ జెండానే
- చెప్పినట్లుగానే కేసీఆర్ ను ఫాంహౌజ్ కు పంపి గులాబీ జెండాను పాతరేసిన
- ఈసారి పచ్చ జెండాను పాతిపెట్టేదాకా విశ్రమించబోను
- ఎంఐఎంకు మేయర్ పీఠం అప్పగించేందుకు కాంగ్రెస్ ఒప్పందం
- ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలంతా బీజేపీవైపే
- ఒవైసీ...ట్రిపుల్ తలాఖ్ రద్దుతో మహిళలకు మేలు జరిగిందా? లేదా?
- అసదుద్దీన్ ఒవైసీకి కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**



02

# సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ గొగోయ్
### పాక్‌తో సంబంధాలు అండగట్టడంపై ఆగ్రహం
### చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరిక

**గౌహతి,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్**

అస్సాంలో రాజకీయ వాతావరణం సోమవారంనాడు ఒక్కసారిగా వెడెక్కింది. తన కుటుంబానికి పాకిస్థాన్ ఏజెంట్ అలీ తౌఖీర్ షేక్‌తో సంబంధాలున్నాయంటూ ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేసిన ఆరోపణలపై లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు.


మిగతా 2లో



# 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్
### మాతాశిశు ఆరోగ్యానికి పెద్దపీట
### సమీక్షలో అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి,ఫిబ్రవరి,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్**

'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కేర్ అండ్ గ్రో ద్వారా మాతాశిశు ఆరోగ్యం, పెరుగుదల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. జనాభా నిర్వహణ, సంజీవని ప్రాజెక్టు, పౌష్టికాహారంపై సోమవారం సీఎం చంద్రబాబు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.



## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో హోరెత్తిన ప్రచారం
11న పోలింగ్‌కు ఎన్నికల సంఘం సర్వం ఏర్పాట్లు

02

## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం
### ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర
### ప్రచారంలో సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఆరోపణలు

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్**

నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సి పల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసం గించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాల పల్లి సింగ రేణిని ఆగం చేసేందుకు చూస్తు న్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసు కుంటున్న వాళ్లు బీఆర్ ఎస్‌కు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించు కోవా లని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచిం చారు. బీజేపీ ప్రభుత్వం తెలం గాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ÷ర్ అయ్యారు.



## రేవంత్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయం
- అందుకే ఓటుకునోటు ఫైలళ్లు దగ్ధం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ



02

### రెండేళ్ల అభివృద్ధిని చూసి
# ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ దక్షిణాది సొమ్మతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు
- మీడియా సమావేశంలో గణాంకాలతో వెల్లడించిన సిఎం రేవంత్ రెడ్డి



02



3

### రాజకీయాలు కాదు
# అభివృద్ధి ముఖ్యం

-మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా-ఎన్నికల ప్రచార సభలో డిప్యూటీ సిఎం భట్టి

# ఏయ్ ఒవైసీ కరీంనగర్ నా అడ్డా

మొదటిపేజీ తరువాయి

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ లో ఎంఐఎంకు మేయర్ సీటును అప్పగించేందుకు కాంగ్రెస్ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందుకోసమే ఒవైసీ జగిత్యాల, కరీంనగర్ వచ్చి ఎంఐఎం సత్తా చూపుతామంటూ, కరీంనగర్ మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని బీరాలు పలుకుతున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఒవైసీని ఉద్దేశించి "ఏయ్ ఒవైసీ...కరీంనగర్ నా అడ్డా. ఇక్కడ ఎగిరేది కాషాయ జెండానే. పచ్చ జెండాను పాతరేస్తా. గతంలో నేను చెప్పినట్లుగానే బీఆర్ఎస్ ను భూస్థాపితం చేస్తా. మళ్లీ చెబుతున్నా.. ఈసారి పచ్చ జెండాను పాకిస్తాన్ కు పంపుతా"అని అన్నారు. ట్రిపుల్ తలాఖ్ తో ముస్లిం మహిళలు పడుతున్న బాధలను తొలగించేందుకే మోదీ ప్రభుత్వం ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేశారని చెప్పారు. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలకు మేలు జరిగిందా? లేదా? సమాధానం చెప్పాలని ఒవైసీని ప్రశ్నించారు. కరీంనగర్ లో కాషాయ జెండా ఎగరేలా? పచ్చ జెండా ఎగరాలా? ఆలోచించి తీర్పు ఇవ్వాలని ప్రజలకు విజప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ ను మతం పేరుతో చిచ్చు పెట్టి మారణ హోమం సృష్టించేందుకే ఎంఐఎం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ గెలిచే పరిస్థితే లేదని, ఈసారి 4 సీట్లకే పరిమితం కాబోతోందని జోస్యం చెప్పారు. పొరపాటున ఎంఐఎంను గెలిపిస్తే కరీంనగర్ లో ప్రజలు ప్రశాంతంగా ఉండే పరిస్థితే ఉండదని చెప్పారు. ముస్లింలను రెచ్చగొట్టి లబ్ది పొందుతున్న ఒవైసీ కుటుంబం పెద్ద ఎత్తున ఆస్తులు కూడగట్టి.. ముస్లింలను మాత్రం బికారులను చేసిందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు కరీంనగర్ లోని బ్యాంక్ కాలనీ, భగత్ నగర్ భగత్ సింగ్ విగ్రహ చౌరస్తా వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. వేలాది మంది తరలివచ్చిన ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బీజేపీ అభ్యర్థులు సునీల్ రావు, చొప్పరి జయశ్రీ, వీణంక రేణుక నాంపల్లి శ్రీనివాస్, పొన్నల లక్ష్మీ మొండయ్యలను గెలిపించాలని కేంద్ర మంత్రి అభ్యర్థించారు. ఈ సందర్భంగా చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...





### బ్యాంకు కాలనీలో ఏమన్నారంటే...

ఈ 24, 51 డివిజన్లో స్మార్ట్ సిటీ కింద చాలా సిసి రోడ్లు వేయించాను డ్రైనేజీలు కట్టించాను. పలుకానీలనీలకు అనుబంధంగా పెద్ద రోడ్లన్నీ వేయించాము. బ్యాంక్ కాలనీలోని పార్కును అమృత్ నిధుల ద్వారా ఆధునికరించి ఇక్కడి ప్రజలకు అందుబాటులోకి తెచ్చాను. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఇక్కడ అభివృద్ధి జరిగింది. 51వ డివిజన్లోనూ చాలా సిసి రోడ్లు వేసాము. గోపి కృష్ణ ఫంక్షన్ హాల్ నుంచి చొప్పదండికి కలిసే రోడ్డు మెయిన్ రోడ్డు ను కేంద్ర నిధులతో వేసాము. ఈ కాలంలో గతంలో తగునీటికి ఇబ్బంది ఉండేది కొత్త పైప్ లైన్లు వేసి మెరుగుపరిచాము. ఇంకా కొన్నిచోట్ల తగునీటి సరఫరాను మెరుగుపరుస్తాము కొత్తగా సిసి రోడ్లు వేస్తాము. బీజేపీకే మేయర్ పీఠం ఖాయమైంది. ఈ సమయంలో 24, 51 డివిజన్లలోనూ బీజేపీ అభ్యర్థులు ఒంటెల సత్యనారాయణరెడ్డి, బండారు వేణులను గెలిపిస్తే.. అత్యధిక నిధులను తీసుకొచ్చి బ్యాంక్ కాలనీ పరిసర ప్రాంతాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా.

### భగత్ సింగ్ బొమ్మ చౌరస్తా వద్ద ఏమన్నారంటే...

ఇప్పుడు మనం ఇక్కడ నిలబడిన స్టాచు నుండి.. బైపాస్ వుడ్ వరకు .. పెద్దమ్మ గుడి మీదుగా మెయిన్ రోడ్డు ఎంత అద్భుతంగా అయిందో మీ అందరికీ తెలుసు. ఈ రోడ్డును కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన స్మార్ట్ సిటీ నిధులతోనే చేపట్టాం. కొన్నేళ్లుగా ఈ రోడ్డు ఎంత దూరం ఉండేదనిది మీ అందరూ చూశారు. ఇలా అవుతుందని ఎప్పుడైనా మీరు ఊహించలేదు. ఇకనుంచి కలెక్టర్ ఆఫీస్ రోడ్డు కూడా కరీంనగర్ లోనే మోడల్గా మారిపోయింది. స్టేడియం నుంచి గోదాం గడ్డకు వెళ్లే రోడ్డు వేశాం. దోబీ ఘాట్ నుంచి బైపాస్ రోడ్డు వరకు మొత్తం సీసీ రోడ్డు కొత్తగా వేసాం. ఉమెన్స్ కాలేజ్ నుంచి సాయి కృష్ణ థియేటర్ రోడ్డు అద్భుతంగా తీర్చిదిద్దాం . ఓల్డ్ ఫిషరీస్ ఆఫీస్ రోడ్డు కూడా కొత్తగా వేసాం. కరీంనగర్ లోనే రజకులకు మోడ్రన్ దోభీ ఘాట్ ను రూపాయలు 2 కోట్లతో నిర్మించాం. నేను 1500 కోట్ల నిధులను కేంద్రం నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేసిన. ఆ వివరాలతో బుక్ లెట్ ప్రింట్ చేసి ఇంటింటికీ పంపితే.. గంగుల కమలాకర్ ఇవి మా నిధులని చెబుతున్నడు. నేనడుగుతున్నా... గంగుల ముఖం మోదీకి తెలుసా? బీజేపీకి నిధులిస్తారు తప్ప బీఆర్ఎస్ పోయి అడిగితే నిధులిస్తారా?... కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 4 సీట్లకే పరిమితం కాబోతోంది. ఇది తెలిసే గంగుల ఒ కరపత్రం కొట్టించి మేమే నిధులు తెచ్చామని తప్పుడు ప్రచారానికి సిద్ధమైనరు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను అమలు చేయడం లేదు. మహిళలకు రూ.2500 లు ఇవ్వడం లేదు. తులం బంగారం లేదు, స్కూటీ లేదు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తున్నారో నిలదీయండి. పొరపాటున కాంగ్రెస్ ను గెలిపిస్తే పన్నుల భారం మోపి ప్రజల నడ్డి విరుస్తారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదలా నిధులు తీసుకొస్తా. పన్నులు భారం లేకుండా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా. దయచేసి అభివృద్ధిని మధ్యలో ఆపవద్దని విజప్తి చేస్తున్నా.

# హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతా
## 20 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి - మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

రాబోయే కాలంలో హుస్నాబాద్ జిల్లా కేంద్రాలతో పోటీ పడేలా అభివృద్ధి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలోని కార్నర్ మీటింగ్లో మాట్లాడారు. పీసీసీ హోదాలో ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చారు. తల్లి నుండి బిడ్డను వేరు చేశారని హుస్నాబాద్ ను బలవంతంగా సిద్దిపేట లో కలిపారనీ దానిని కరీంనగర్ లో కలుపుతామని హామీ ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకుంటామన్నారు.
హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ తెచ్చాం. 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం. చౌటపల్లి లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. ఐటీఐ లను అప్ గ్రేడ్ చేసిన ఏటీసీని ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అన్నారు. గతంలో హుస్నాబాద్ కి ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు రాలేదు. ఇప్పుడు పట్టణంలో 600 ఇందిరమ్మ ఇళు మంజూరు చేశాం. అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. బస్ స్టేషన్ అభివృద్ధి చేశాం. అన్ని ప్రాంతలకు బస్సులు వెళ్లేలా చేశాం. ఎల్లమ్మ చెరువు, కొత్త చెరువు, పల్లె చెరువు అభివృద్ధి పనులు చేస్తున్నాం. షాపులోకి వర్షపు నీరు రాకుండా రూ.8 కోట్ల తో మార్కెట్ లో పనులు



ప్రారంభించాం. నాకు 20 స్థానాలు గెలిపించండి నాకు అండగా ఉండండి. అభివృద్ధిలో ఆశీర్వదించండి. హుస్నాబాద్ ప్రాంతాన్ని అందరి కంటే అగ్రగామిగా ఉంచుతామన్నారు. ఎంపీగా గెలిచి తెలంగాణ కోసం పార్లమెంట్ లో కొట్లాడి మీ గౌరవాన్ని పెంచిన. ఇప్పుడు మంత్రిగా మరింత అభివృద్ధి చేస్తున్న. నాకు 20 కి 20 స్థానాలు గెలిపించండి, అండగ నిలబడండి అని మంత్రి చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

# సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ గొగోయ్

'సిట్' నివేదికను ముఖ్యమంత్రి తొక్కిపెట్టారని ఆరోపించారు. తన భార్య, మైనర్ పిల్లలను కూడా ఇందులోకి లాగారని, వారిపై అసంబద్ధమైన, తప్పుడు ఆరోపణలు చేసిన సీఎంపై చట్టపరంగా ముందుకు వెళ్తామని చెప్పారు. గొగోయ్ 2013లో పాకిస్థాన్ వెళ్లడాన్ని హిమంత బిశ్వ శర్మ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తాజాగా ప్రశ్నించారు. వీసా పర్మిషన్ ఉన్న ప్రాంతాలకు, ఆయన పర్యటించిన లొకేషన్లకు మధ్య తేడాలున్నాయని అన్నారు. తక్షశిల అంటూ గొగోయ్ చెప్పిన ప్రదేశం ఇస్లామాబాద్లో లేదని, పాకిస్థాన్లోని రావల్పిండి జిల్లాలో ఉందని అన్నారు. ఇది అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్లకు మాత్రమే పర్యటనకు వీసా అనుమతిస్తుంటే ఆయన తక్షశిల ఎలా వెళ్లారని నిలదీశారు. నిర్దేశిరచిన ప్రదేశాల్లో మినహా ఇతర చోట్లకు వెళ్లేందుకు పాకిస్థాన్ ఇమిగ్రేషన్ రూల్స్ అనుమతించవన్నారు. రావల్పిండిలో పాకిస్థాన్ ఆర్మీ జనరల్ హెడ్క్వార్టర్స్ కూడా ఉందన్నారు. గొగోయ్ వెళ్లడానికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారపర్వం

**హైదరాబాద్,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు ఉధృతంగా ప్రచారం సాగింది. కాంగ్రెస్ నుంచి మంత్రులు తమ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. అధికార , ప్రతిపక్ష పార్టీలు తమ సత్తా నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్స్గా భావిస్తున్నాయి. అగ్రనేతల పర్యటనలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారంతో ఇన్నాళ్లూ మార్మోగిన వీధులన్నీ ఇప్పుడు నిశ్శబ్దంగా మారాయి. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ ఎన్నికల్లో ఓటర్ల బలం గణనీయంగా ఉంది. మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవడానికి మొత్తం 52,43,023 మంది ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ఇందులో పురుష ఓటర్ల సంఖ్య 25,62,639 కాగా, 26,80,014 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం ఈ ఎన్నికల్లో కీలక పరిణామంగా కనిపిస్తోంది.

మొదటిపేజీ తరువాయి

# రెండేళ్ల అభివృద్దిని చూసి ఓటేయండి

**హైదరాబాద్,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాస్త్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళ్తున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు.

# "ప్రాథమిక అభ్యాస అధ్యయనం" (FLS) మోడల్ పరీక్షలు నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువును అంచనా వేసే అధ్యయనం "ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ"లో భాగంగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. 3వ తరగతి విద్యార్థులతో గణితం, ఆంగ్ల పాఠాలు చదివించారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కి సంబంధించిన మోడల్ టెస్ట్ పేపర్లలోని పలు ప్రశ్నలను అడుగుతూ విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీలో భాగంగా జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా విద్యార్థులకు ర్యాండడమైజేషన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్.ఎల్.ఎస్ కి సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులకు తరచూ మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యా సంవత్సరం కొద్దికాలమే ఉన్నందున ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి పాల్గొన్నారు.





# ఈనెల 12వ తేదీన మండల పరిషత్ సమావేశం

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

గంపలగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 12 తేదీ ఉదయం 10:30 గంటలకు ఎంపీపీ జి శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు గంపలగూడెం మండల ఎంపీడీవో టి సరస్వతి తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, సభ్యులు హాజరుకావాలని ఆమె కోరారు.

# పాలమాకుల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

**ఆసుపత్రి భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ తో కలిసి శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే.**

**శంషాబాద్. ఫిబ్రవరి 9. నేషనలిస్ట్ వాయిస్**

. పాలమాకుల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికీ సహకరిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు . శంషాబాద్ మండలంలోని పాలమాకుల సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తో కలిసి ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి. డ్వాక్రా మహిళల భవన ( వివో) నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథక0 జి రామ్ జి పథకం కింద మంజూరైన 10 లక్షల రూపాయల నిధులతో గ్రామ సమాఖ్య (వి ఓ) భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి కేటాయించిన 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న పల్లె దవాఖాన భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పాలమాకుల గ్రామ అభివృద్ధికి తాను అండగా ఉంటానని ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు. పాలమాకుల గ్రామంలో జనాభా అధికంగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉన్నదని సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తెలిపారు . ఎమ్మెల్యే ప్రకాష్ అన్న సహకారంతో శరవేగంగా అభివృద్ధి పనులను చేపడతామని అన్నారు. గ్రామంలో పరిష్కరించాల్సిన సమస్యలు అనేకం ఉన్నాయని అంచలంచలుగా వాటిని పరిష్కరించి ప్రజలకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్ని. మండల కాంగ్రెస్ నాయకులు గణేష్ గుప్తా. కొడిగంటి చంద్రారెడ్డి. ఉప సర్పంచ్ కుమార్. పంచాయతీ సభ్యులు బతుల్ బేగం. బొద్దం నీరజ. సారా రాకేష్. పోచన్న గారి సంధ్య. తుమ్మల సుమలత. గందె అజయ్ కుమార్. బద్రి పల్లి ప్రవీణ్ కుమార్. మల్లెల నర్సింగరావు. కుమ్మరి చంద్రశేఖర్. గుడాల అర్చన శబరి. సుక్క ప్రవీణ్ కుమార్. శంకర్. శివరాం స్థానిక నాయకులు పి అశోక్ కుమార్ గౌడ్. ఆంజనేయులు గౌడ్. ప్రభాకర్ జుర్కి రమేష్. మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రేడియంట్ శ్రీ విజ్ఞాన్ విద్యా నికేతన్ వార్షికోత్సవం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి**

**సంప్రదాయ ఆటపాటలతో అలరించిన పాఠశాల విద్యార్థులు**

**ఆకట్టుకున్న ఫోన్ వాడకం, మద్యపానం అనర్థాలపై డ్రామా**

**డాక్టర్ శివరాత్రి యాదగిరిని సన్మానించిన పాఠశాల యాజమాన్యం**

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 9(నేషనలిస్ట్ వాయిస్) :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో అత్యుత్తమ ఫలితాలకు వేదికగా ప్రైవేట్ పాఠశాలలో రేడియంట్ శ్రీ విజ్ఞాన్ విద్యా నికేతన్ ఒక ఉత్తమ పాఠశాలగా రాణిస్తూ 16వ వార్షికోత్సం వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి కొనియాడారు. సోమవారం సూరారంలోని రేడియంట్ శ్రీ విజ్ఞాన్ విద్యా నికేతన్ పాఠశాల 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులు ప్రదర్శించిన కళాఖండాలను తిలకించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప్రత్యేకంగా రూపొందించిన సెల్ ఫోన్ వాడకం, మద్యపాన సేవనం వలన కలిగే అనర్థాల గురించి డ్రామా కార్యక్రమం చూపరులను అమితంగా ఆకట్టుకుంది. సామాజిక అంశాలపై పాఠశాల చిన్నారులు ప్రత్యేక వేషధారణలతో సాంప్రదాయ ఆటపాటలతో ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ.. రేడియంట్ శ్రీ విజ్ఞాన్ విద్యా నికేతన్ ఉత్తమ ఫలితాలతో నెంబర్ 1 పాఠశాలగా రాణిస్తుందని, చదువుతో పాటు విద్యార్థులలో సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో గొప్ప సమాజం ఏర్పాటుకు పిల్లలలో విలువలతో కూడిన బోధనలు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. అనంతరం రేడియంట్ శ్రీ విజ్ఞాన్ విద్యా నికేతన్ 16వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు, సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిని రేడియంట్ శ్రీ విజ్ఞాన్ విద్యా నికేతన్ యాజమాన్యం ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ.. గత 16 సంవత్సరాలుగా రేడియంట్ శ్రీ విజ్ఞాన్ విద్యా నికేతన్ పాఠశాలలో పేద మధ్య తరగతి విద్యార్థులకు అనుకూలంగా అతి తక్కువ ఫీజులతో ఉత్తమ విద్యాబోధనలు చేయడం జరుగుతుందని, ఉత్తమ ఫలితాలతో ప్రథమ స్థానంలో పాఠశాల నిలవడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందని, అందుకు సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలని తెలిపారు. ఈ వేడుకలలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# పెద్దమరూరు గ్రామం లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన

**చిన్నంబావి ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్**

**ఎండాకాలంలో మొక్కలు ఎండిపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్ద మారూర్ గ్రామ పంచాయతీ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడు సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కల పరిస్థితిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక్క మొక్క కూడా ఎండిపోకుండా నీటి సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలి అని అధికారులను ఆదేశించారు. మొక్కలు చనిపోతే బాధ్యత సంబంధిత అధికారులదేనని స్పష్టం చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు ఉపయోగపడే విధంగా పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పనుల ప్రగతిని, కొలతలను పరిశీలిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పని చేసిన వారికి అధిక కూలి లభిస్తుందని తెలిపారు. అలాగే గ్రామంలోని కూలీలు అందరూ వంద రోజుల పని దినాలను పూర్తిగా వినియోగించుకోవాలని, పనిస్థలాల్లో ఫస్ట్ ఎయిడ్ సదుపాయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో ఎంపీఓ రామస్వామి, ఏపీఓ ధనుంజయ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ టు సులగిరి శ్రీనివాసులు, సీనియర్ మేటి అంజమ్మ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**పాటన్చెరు/ నేషనలిస్ట్ వాయిస్:**

సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బురిగారి శోభ కృష్ణ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు పాల్గొని పార్టీ శ్రేణులకు ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేదల పక్షాన నిలిచిందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, రాజు, చీన్ని తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ప్రకటిస్తూ గెలుపుకు అండగా నిలిచారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు రగవెందర్ రెడ్డి సమరసిహ్మా రెడ్డి చిన్ని సాయిూ మనోజ్ పాల్గొన్నారు.



# కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించండి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9**

30వ వార్డు ప్రజలకు నా విజ్ఞప్తి 30వ వార్డు అభివృద్ధి కే నా మొదటి ప్రాధాన్యత వార్డులో హై మాస్ లైట్లను ఏర్పాటు చేసి ప్రతి వీధి లో మురికి కాలువలు నిర్మస్తా అలాగే రోడ్లు నిర్మంచి వర్షం నిలవకుండా చేస్తాను, మీకు ఇచ్చిన మాట నా వాగ్దానం వార్డులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి యువకులు మహిళలకు ఆయురారోగ్యాలతో ఉండే విధంగా ప్రతి గడప గడప కు ఇంటి ఇంటికి నిత్యం తిరుగుతూ పర్యవేక్షణ చేస్తాను, ఒక్కసారి బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి అని కోరారు, మంచే రేణుక శ్రీనివాస్ గారి గుర్తు కారు గుర్తుకు కు ఓటేసి భారీ మెజారిటీ ఇప్పించగలరని కోరుతున్నాను.

# శివరాత్రి గుడిగుట్ట జాతర గోడ ప్రతులను ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం 9 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్ )**

తిర్యాణి మండలం గుడిపేట్ గ్రామంలో శివరాత్రి మహోత్సవం సందర్భంగా నిర్వహించనున్న గుడిగుట్ట జాతరకు సంబంధించిన గోడ ప్రతులను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క విడుదల చేశారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ శివరాత్రి గుడిగుట్ట జాతర గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే జాతర నిర్వహణలో శాంతి భద్రతలు, భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ఆలయ కమిటీ సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ఐక్యత మరింత బలపడుతుందని, యువత సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# బోరింగు మరమ్మత్తులు చేపించిన వార్డ్ నెంబర్

**వెల్గటూర్ ఫిబ్రవరి09 (నేషనలిస్ట్ వాయిస్)**

వెల్కటూర్ మండల కేంద్రంలోని పదో వార్డులో బోరింగ్ బాగులేక నీటితో ఇబ్బంది పడుతున్న సమస్యను వార్డు ప్రజలు స్థానిక వార్డ్ నెంబర్ ఎనగందుల నరేష్ కు తెలుపగా వెంటనే స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి మరియు పంచాయతీ కార్యదర్శి సహకారంతో బోరింగ్ మరమ్మతులు చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



# స్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వెంచేసి ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానమునందు 28-2-2026 తేదీ నుండి5-3-2026 తేదీ వరకు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవముల సందర్భంగా జరిగే ఏర్పాట్ల గురించి సమన్వయ సమావేశం తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో 12-2-2026 ఉదయం10-30 గంటలకు అనగా గురువారం రోజున నిర్వహించ బడుతుందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీమతి నేల సంధ్య తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత వివిధ శాఖల అధికారు లు పాల్గొంటారని తెలిపారు.



# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**హుస్నాబాద్ ఫిబ్రవరి 09 నేషనలిస్ట్ వాయిస్**

సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 ప్రక్రియలో భాగంగా సోమవారం సాయంత్రం హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల లో పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ మరియు రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... స్టేట్ ఎలక్షన్ నియమావళి 10 న పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. పోలింగ్, పోలీస్ సిబ్బందికి మధ్యాహ్న భోజనం ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున మొత్తం 40 పోలింగ్ స్టేషన్ లలో సజావుగా జరిగేలా ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. రిసెప్షన్ ప్రక్రియ పూర్తి కాగానే బ్యాలెట్ బ్యాక్ లు స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సీల్ వేసాక 24/7 గట్టి బందోబస్తు కల్పించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. 13 న కౌంటింగ్ కి సంబంధించి 12 న అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ గూర్చి పలు సూచనలు చేశారు. కౌంటింగ్ సిబ్బందికి ఎలాంటి ప్రశ్నలు తలెత్తిన వారి కరదీపికలోని అంశాల ప్రకారం నివృత్తి చెయ్యాలని తెలిపారు. ఈ ఎన్నికలు సజావుగా జరిగేలా మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఏ సి పి సదానందం, తహసిల్దార్ లక్ష్మా రెడ్డి తదితరులు ఉన్నారు.



మొదటిపేజీ తరువాయి

# రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం

**ఖమ్మం,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్**


మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టణానికి కొత్త రూపు

## మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కూమార్

హుస్నాబాద్ ఫిబ్రవరి 09 నేషనలిస్ట్ వాయిస్

సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్కుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పరిమిత పాలనకే పరిమితమైందని, ఈ కాలంలో హుస్నాబాద్‌కు చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని ఆయన విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ పట్టణం రూపురేఖలు పూర్తిగా మారాయని చెప్పారు. పట్టణంలో ఎక్కడ చూసినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని అన్నారు. రోడ్ల విస్తరణ, మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, నూతన మున్సిపాలిటీ భవనం, సమీకృత ప్రభుత్వ కార్యాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, గురుకుల పాఠశాలలు ఇవన్నీ బీఆర్ఎస్ పాలనలోనే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతులను రాజులుగా మార్చిన ప్రభుత్వం బీఆర్ఎస్ అని, కరువు గడ్డగా ఉన్న ప్రాంతాలను కోనసీమగా మార్చిన చరిత్ర ఉందన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రస్తుతం మంత్రి ఉన్న ప్రభాకర్ బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పనులకు శంకుస్థాపనలు చేస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయని, చేతల్లో మాత్రం పనులు కనిపించడం లేదని అన్నారు. హుస్నాబాద్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, అభివృద్ధిని చేసిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఒక్కటే తెలంగాణకు ఇంటి పార్టీ అని, తెలంగాణ ప్రజలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ ఒక్కటే అని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో హుస్నాబాద్‌ను అభివృద్ధి చేసినట్లే, మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని... రాబోయే ప్రభుత్వంలో ఇంకా గొప్పగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.





హుస్నాబాద్ ఎన్నికల్లో కేసీఆర్‌కు మద్దతుగా నిలబడి, ఈ గడ్డ తెలంగాణ గడ్డ అని మరోసారి నిరూపించాలని ఆయన ఓటర్లను కోరారు.

# చండూరు సమర భేరి

నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 9

మున్సిపల్ ఎన్నికల కార్నర్ మీటింగ్ చండూరు సమరభేరి లో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొన్నారు. అంగడిపేట నుండి చండూరు పట్టణం సెంటర్ వరకు భారీ ర్యాలీ తో సభా ప్రాంగణం రావడం జరిగింది. ఈ ఒక సభకు అధికంగా తరలివచిన మహిళలు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చండూరులో చాలా సమస్యలున్నాయి వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత నాది చండూరు పట్టణంలోని 10 వార్డుల కాంగ్రెస్,సిపిఐ మిత్రపక్ష సభ్యులను గెలిపించండి నేను అభివృద్ధి చేసి చూపిస్తా మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఇక్కడ ఓటు విలువ పెరిగింది.నా ఎమ్మెల్యే పదవి త్యాగం వల్ల నాకు అన్యాయం జరిగిన మునుగోడు ప్రజలకు న్యాయం జరిగింది. దోపిడీకి వ్యతిరేకంగా, అవినీతికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన గొంతు వినిపించే పరిస్థితి వస్తే నేను ముందుంటా, కాంగ్రెస్ ప్రజా పాలనలో రేషన్ కార్డులు ఇచ్చాము సన్న బియ్యం ఇస్తున్నాం,చండూరు మున్సిపాలిటీలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలందరికీ త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి ఇల్లులు కట్టిస్తా రాజగోపాల్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే కొట్లాడుతూనే ఉంటాను పేద ప్రజల కోసం పోరాడుతూనే ఉంటా చండూరులో ఇప్పటివరకు 10శాతం అభివృద్ధి మాత్రమే జరిగింది ఇంకో 90శాతం అభివృద్ధి చేసుకోవాలి నా బలం బలగం మునుగోడు ప్రజలు మీరు నా వెంట ఉంటే ఎంత దూరమైనా వెళ్తా కొట్లాడుతా.కాంగ్రెస్ పార్టీని గెలిపించండి మీ అభివృద్ధి కావాలంటే మీరు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని తెలిపాడు.

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ**

ఈ బహిరంగ సభ చూసిన తర్వాత ప్రత్యర్థి వాళ్లకి ఓటు అడిగే నైతిహక్కు కూడా ఉంటుందా అని రాష్ట్రంలో పెద్ద ప్రజాబలం కలిగిన నేత రాజగోపాల్ రెడ్డి ప్రజల కోసం తపన పడుతున్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి తన శక్తి కొలది ప్రజల కోసం రాత్రి బవులు పనిచేస్తున్న వ్యక్తి ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ గల్లంతవ్వాలి అని మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్థాయిగా అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తున్నారు. కాంగ్రెస్ మద్దతుతోనే నేను శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యాను, నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సాగు త్రాగునీరు ప్రాజెక్టులతో పాటు రోడ్ల అభివృద్ధి విద్యుత్తు ఆధునీకరణ కోసము కలిసి పని చేస్తాం అని సత్యం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సంధ్యా రెడ్డి మాట్లాడుతూ,మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి బెల్ట్ షాపుల్ని రద్దు చేసిన ఘనత రాజన్నకే చెందిందని,రాజగోపాల్ అన్న ప్రేమ మునుగోడు కు చాలా అవసరం రాజగోపాల్ అన్న సేవలను తెలంగాణ సమాజం కోరుకుంటుంది.మహిళల ఆత్మగౌరవం కోసం రాజన్న అడుగు ముందుకేసి బెల్ట్ షాపులను నిర్మూలి స్తున్నాడు ఆమె సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, పుర చైర్మన్ 6వ వార్డు అభ్యర్థి కోడి శ్రీనివాసులు,1 వార్డు అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ,2 వార్డు అభ్యర్థి బుషిపాక వాసు,3 వ వార్డు అభ్యర్థి దొటి సుజాత,4 వ వార్డు అభ్యర్థి జెల్లా ధనమ్మ, 5వ వార్డు అభ్యర్థి కాట్రోత్ సుగుణ,7 వ వార్డు అభ్యర్థి కోడి సుష్మ,8 వ వార్డు అభ్యర్థి భూతరాజు





దశరథ, 9 వ వార్డు అభ్యర్థి కలిమికొండ పారిజాత,10 వ వార్డు అభ్యర్థి కటకం రమేష్ తోపాటు నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.

# నేడు పోలింగ్ మెటీరియల్ పంపిణీ

### ఎన్నికలు పక్కాగా నిర్వహించాలని కలెకట్ర్ ఆదేశం

సిద్దిపేట,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్

మున్సిపల్ ఎలక్షన్లకు సంబంధించి ఈ నెల 10న పోలింగ్ మెటీరియల్ పంపిణీ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎలక్షన్ ఆఫీసర్, కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. 11న పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి టిఫిన్, భోజనం, స్నాక్స్ వంటివి అందజేయాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని స్పష్టం చేశారు. 13 జరిగే కౌంటింగ్ పక్రియలో ఏజంట్లకు పరిమిత పాస్‌లు ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు జరగనున్న హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల పరిధిలో డ్రై డేలను ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ కే. హైమావతి అన్నారు. నేటి సాయంత్రం 5 గంటల నుంచి 11న పోలింగ్ పక్రియ ముగిసే వరకు, ఓట్ల లెక్కింపు 13న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తి అయ్యే వరకు ఆయా మున్సిపాలిటీల పరిధిలో డ్రై డే గా ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మెదక్ జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు

### అల్లర్లు సృష్టిస్తే నాన్‌బెయిలబుల్ కేసులు: ఎస్పీ

మెదక్,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్

మెదక్ జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీ లకు సంబంధించి ఈ నెల 11న జరగనున్న ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గొడవలకు పాల్పడినట్లయితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల్లో సుమారు 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. మొత్తం 75 వార్డులకు 150 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని, ఇందులో 21 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి ప్రత్యేక నిఘా పెట్టినట్లు వివరించారు. 1,206 మంది నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందస్తు బైండోవర్ చేసినట్లు చెప్పారు. జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టడంతో ఆదివారం వరకు రూ.2,69 లక్షల నగదు, 40 కేసుల్లో సుమారు రూ. 5,23,250 విలువైన 557.44 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రూ.3,36,000 విలువగల 336 గ్రాముల డ్రగ్స్, రూ.9,25,250 విలువైన ఫ్రీబీస్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎంసీసీ ఉల్లంఘించిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ప్రజలను కోరారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్ల పై ఆరా చేసిన కలెక్టర్

నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం 09

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ అన్నారు.సోమవారం ఆయన నల్గొండ జిల్లా చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన చండూరు మున్సిపల్ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను తనిఖీ చేశారు.స్టాచ్యుటరీ,నాన్ స్టాచ్యుటరి మెటీరియల్‌ను విభాగాల వారీగా లేబులింగ్ చేసి అమర్చాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లు,చెక్‌లిస్ట్‌లను స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.మెటీరియల్ రిసీవింగ్, ఇష్యూ ప్రక్రియలు పూర్తిగా మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా చూడాలని,సిబ్బంది రాగానే ముందుగా హాజరు తీసుకొని చెక్ లిస్ట్ లో ఉన్న ఎన్నికల సామాగ్రి లో ప్రతి వస్తువును అందేలా చూడాలని అన్నారు. రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే పోలింగ్ సిబ్బంది, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సిబ్బందికి సమయానికి భోజనాలు,తాగునీరు, సదుపాయాలు కల్పించాలని సిబ్బంది వాహన పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు.విశ్రాంతి కోసం వేచి ఉండే ప్రదేశం, శౌచాలయాలు,విద్యుత్ సరఫరా,ఫ్యాన్స్,లైటింగ్ వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు.భద్రతా పరంగా సెంటర్‌లో సీసీటీవీ పర్యవేక్షణ,పోలీస్ బందోబస్తు,పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, మెటీరియల్ భద్రతకు ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి,పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెటీరియల్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా జరగాలంటే ప్రతి స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ ,మున్సిపల్ కమిషనర్ మల్లేశం,ఎంపీడీవో బండారి యాదగిరి,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

### శంకుస్థాపన చేసిన నెల రోజుల లోపే షెడ్డు ప్రారంభం

నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 9



దేవాలయానికి సేవ చేసే భాగ్యం కలగడం నా అదృష్టమని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని శ్రీ మోక్షలింగేశ్వర స్వామి దేవాలయ గర్భగుడి ముందు వచ్చే భక్తులు వాతావరణ పరిస్థితుల వల్ల ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఫౌండేషన్ చైర్మన్ స్వయంగా చొరవ తీసుకుని ఇచ్చిన మాట ప్రకారం శంకుస్థాపన చేసిన నెల రోజుల లోపే షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించారు.ఆలయ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులకు ఆలయ కమిటీ, శివ స్వాములు, భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయానికి వచ్చినప్పుడు భక్తులు సరైన వసతి లేక టెంట్లు వేసుకొని ఇబ్బంది పడటం చూసి ఆ ఇబ్బందిని తొలగించాలనే లక్ష్యంతోనే శాశ్వత షెడ్డును నిర్మించామని తెలిపారు.సమాజంలోని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, వైద్యం,యువతకు ఉపాధి కల్పన, ఆధ్యాత్మిక చింతన పెంచడమే ఇ ఎల్ వి ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ముగిసిన మున్సిపల్ ప్రచార పర్వం

నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఫిబ్రవరి 9

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. మైకులు మూగబోయాయి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మున్సిపల్ రిటర్నింగ్ అధికారి కోటేశ్వర రెడ్డి తెలిపారు.పోలింగ్ రోజు పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామని సీఐ ఆదిరెడ్డి , ఎస్ఐ శివకుమార్ తెలియజేయడం జరిగింది.



# కాంగ్రెస్ కు కళాకారుల మద్దతు

**హుస్నాబాద్ ఫిబ్రవరి 09 నేషనలిస్ట్ వాయిస్**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపలిటీ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాకారులు పాల్గొన్నారు. అలాగే తమ సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి 20 వార్డులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నేర్నాల కిషోర్ పిలుపుమేరకు కోరారు. ఇందులో హుస్నాబాద్ ప్రాంతా నిరుద్యోగ ఉద్యమ కళాకారులు ప్రచారం చేశారు. ప్రచారంలో పాల్గొన్న నిరుద్యోగ కళాకారులు కళ్లెం లక్ష్మణ్, గడిపే బాలు, చిన్న, తాడూరి సురేష్, మామిడి శేఖర్ ఉన్నారు.



# చివరి రోజుప్రచారం ముగింపు వేళ 1,2,6 వార్డుల్లో ఆత్రం సుగుణక్క ముమ్మర ఇంటింటి ప్రచారం

**జన్నారం9 ఫిబ్రవరి( నేషనలిస్ట్ వాయిస్ )**

సోమవారంతో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 6వ వార్డుల్లో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలనే లక్ష్యంతో ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ..ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు కాదు ఇది ప్రజల ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు సంబంధించిన పోరాటం. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మున్సిపాలిటీలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేస్తాం. ప్రజల సమస్యలను కౌన్సిల్‌లో బలంగా వినిపించే నిజమైన ప్రజా ప్రతినిధులను అందిస్తాం. మాటలతో కాదు చేతలతో పనిచేసే పాలన కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఇవ్వగలదు.ప్రజల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్. ప్రజల మధ్య తిరిగిన నాయకులే మా అభ్యర్థులు. ఈ ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి, న్యాయానికి మద్దతు ఇవ్వాలని సుగుణక్క పిలుపునిచ్చారు.







# పెద్దమారురు్ గ్రామం లో భక్తి శ్రద్దలతో శివస్వాముల ఇరుముడి కార్యక్రమం

### మల్లన్న సన్నిధికి పాదయాత్రగా బయలుదేరిన మాలధారులు

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామం శివ భక్తులతో భక్తి మయమైంది. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శివస్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. గత 41 రోజులుగా కఠినమైన శివస్వాముల దీక్షలో ఉన్న మాలధారులు సోమవారం ఇరుముడులు కట్టుకుని “హర హర మహాదేవ” నామస్మరణల మధ్య శ్రీశైలం మల్లన్న సన్నిధికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మాలధారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారుమోగగా, భక్తుల హృదయాలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయాయి. ఈ సందర్భంగా శివస్వాములు మాట్లాడుతూ, 41 రోజుల శివ దీక్ష అనేది కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, మనిషిని సన్మార్గంలో నడిపించి ఆత్మశుద్ధికి దారి చూపే పవిత్ర క్రతువని అన్నారు. దీక్షలో భాగంగా పాటించే కఠిన నియమాలు మనిషిని దురలవాట్లకు దూరం చేసి భక్తి, క్రమశిక్షణ, సహనం వంటి విలువలను నేర్పుతాయని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ, శివ దీక్ష వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని, జీవితంలో సద్గుణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. మాలధారులు దీక్ష సమయంలోనే కాకుండా యాత్ర ముగించుకుని తిరిగి వచ్చిన తరువాత కూడా అదే నియమ నిష్ఠలను, భక్తి భావాన్ని కొనసాగించాలని సూచించారు. సమాజంలో అందరి ప్రేమాభిమానాలు పొందే విధంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివస్వాములు, మాలధారులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం భక్తి రసధారతో పులకించిపోయింది.



# మచ్చ సురేష్ ను ఐదో వార్డ్ కౌన్సిలర్ గా గెలిపించండి

### బి ఆర్ ఎస్ అభ్యర్థుల ను గెలిపించండి.
### మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరాలి.
### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**తొర్రూరు ఫిబ్రవరి 09(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూర్ మున్సిపల్ పరిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటి ప్రచారం చేస్తూ ఐదవ వార్డు లో టిఆర్ఎస్ అభ్యర్థి మచ్చ సురేష్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఐదవ వార్డ్ ఓటర్లను కోరారు. ఛాంబర్ అధ్యక్షునిగా రెండ వ సారి గెలిచి వ్యాపారస్తులకు చేదోడు వాదోడుగా ఉన్న మచ్చ సురేష్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నాడని మచ్చ సురేష్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేసినారు. ఓటర్లు మచ్చ సురేష్ కు జై కొడుతూ సురేష్ కార్ గుర్తుకు ఓటేస్తామని అన్నారు. అభ్యర్థి సురేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి తొర్రూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని రెండుసార్లు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా ఎన్నికై చాంబర్ అభివృద్ధికి తోడ్పడ్డానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని ఐదో వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, ఐదో వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి,కోసం,పాటుపడతానని ప్రజలకు వాగ్దానం చేసినారు. ఐదో వార్డు ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలవగలరని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మచ్చ సురేష్ ఐదో వార్డు ప్రజలతో



అన్నారు. పెన్షన్లు గాని ఇల్లు లేని వారికి ఇల్లు కానీ, ఏ ఆపద వచ్చిన కలవండి, మీ సమస్యలు నా సమస్యగా పరిష్కరిస్తా.కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మైనార్టీతో గెలిపించాలని కోరారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికుల ప్రదర్శన

**గార్ల ఫిబ్రవరి 9 (నేషనలిస్ట్ వాయిస్)**

కార్మికుల కు గొడ్డలి పెట్టుగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఈ నెల 12న దేశ వ్యాప్తశీ గా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాస్ కోరారు. సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం పట్టణ పుర విధుల్లో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్పు చేసిందన్నారు. హమాలీ సంక్షేమ బోర్డు,బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధించాలని, లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్థానిక నెహ్రూ సెంటర్ నుశీడి ప్రారంభమైన ప్రదర్శన డోర్నకల్ రోడ్డు,ఆర్.ఆర్. చికెన్ మార్కెట్ రోడ్డు, మెయిన్ బజార్, బయ్యారం రోడ్డు బజారు మీదుగా సాగిన ఈ ప్రదర్శన లో ఆయా సంఘాల రాష్ట్ర నాయకులు అంబటి వీరాస్వామి, బండ్ల అప్పిరెడ్డి, మండల నాయకులు ఎస్. కె. మౌలానా, జడ శ్రీను,లల్లూ,బి. వెంకన్న, పిడుగు సర్వయ్య, ప్రవీణ్,సర్వర్, మల్లయ్య,సాయి,ఇస్త్రారీ,పి. దాసు,కోటయ్య, సునీల్, రాంబాబు ఆయా రంగాల కార్మికులు పాల్గొన్నారు.




# 4వ వార్డ్ అభ్యర్థి పేపర్ ఖాదర్ భాషను భారీ మెజార్టీతో గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి
### 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ బాషా
### 4వ వార్డ్ ఇంచార్జి కారంగి బ్రహ్మయ్య

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ పాషా. 4వ వార్డులోని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుంచి మంచి స్పందన వస్తుంది. ప్రజలు ఆదరిస్తూ ఆశీర్వదిస్తూ అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్న ఓటర్లు. వార్డులోని ఓటర్లుతో మమేకమై ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న అభ్యర్థి పేపర్ ఖాదర్ పాషా. టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, ఇచ్చిన సంక్షేమ పథకాలను 4వ వార్డు ప్రజలకు వివరిస్తూ విజయం వైపు ముందుకు దూసుకుపోతున్న పేపర్ ఖాదర్ పాషా. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ బాషా, 4వ వార్డు ఇంచార్జ్ కారంగి బ్రహ్మయ్య, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, ఏం డి. ఎక్బల్, మాజీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ ఖాజా, షాబుద్దీన్, సంపంగి మద్దిలేటి, బంకలి మద్దిలేటి, భోగ్యం రామ్ చందర్ నాయుడు, మాజీ సర్పంచ్ దశరథం, రవీందర్ గౌడ్, శ్రీను, రాముడు, నాగేష్, రాజు, వార్డులోని బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాలు

### భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట ఫిబ్రవరి 9**

చిన్న శంకరం పేట మండలంలోని సూరారం గ్రామంలో దొంతి సిద్ద గౌడ్ కుటుంబ సభ్యులతో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి కోలాల బండ్లు బోనాలు సమర్పించారు. ఆలయ వార్షికోత్సవ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం మహిళలు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు, హోమం అమ్మవారి కళ్యాణం, ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామస్తులందరూ బోనాల పండుగను జరుపుకున్నారు. మహిళలు గ్రామంలోని పూరవీధుల్లో, ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు భక్తులను విశేషంగా అలరించాయి గ్రామానికి చెందిన వారే కాకుండా పరిసర గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు .







# అంగరంగ వైభవంగా అమ్మవార్ల బోనాలు


- శ్రీ రేణుక ఎల్లమ్మకి కోలాల బండ్ల బోనాలు

సూరారంలో కన్నుల పండుగగా జాతర

పోతరాజుల విన్యాసాలు డప్పు చప్పుళ్ళు

భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్న శంకరంపేట ఫిబ్రవరి 9**



చిన్న శంకరం పేట మండలంలోని సూరారం గ్రామంలో దొంతి సిద్ధ గౌడ్ కుటుంబ సభ్యులతో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి కోలాల బండ్ల బోనాలు సమర్పించారు. ఆలయ వార్షికోత్సవ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం మహిళలు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు, హోమం అమ్మవారికి కళ్యాణం, ప్రత్యేక పూజలు తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. సాయంత్రం గ్రామస్తులందరూ బోనాల పండుగను జరుపుకున్నారు. మహిళలు గ్రామంలోని పురవీధుల్లో, ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు భక్తులను విశేషంగా అలరించాయి గ్రామానికి చెందిన వారే కాకుండా పరిసర గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున




తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు .

# అత్యవసర సమయాల్లో ధైర్యంగా ఉండాలి

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**

లిటిల్ జీనియస్ హై స్కూల్లో రెండో తరగతి చదువుతున్న త్రినయన సమయస్ఫూర్తితో తమ తల్లి, దండ్రుల మరియు బంధువులను ప్రాణాపాయ స్థితి నుండి కాపాడిన వైనాన్ని లిటిల్ జీనియస్ పాఠశాల కరస్పాండెంట్ బండి మహాదేవ్ తెలుపుతూ త్రినయన తల్లి, దండ్రులు బంధు మిత్రులతో కలిసి దైవ దర్శనానికి వెళ్లి వస్తూ ఉండగా ప్రమాదవశాత్తు మూడు బొమ్మల మేడిపల్లి వద్ద వారు ప్రయాణిస్తున్న వాహనము ఆర్టీసీ బస్సును ఢీకొట్టడం వల్ల టవేరాలో ప్రయాణిస్తున్న 11 మందిలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి తల్లిదండ్రులకు గాయాలై రక్తస్రావం జరుగుతూ ఉన్నా కానీ ఆ చిన్నారి ధైర్యంతో సమయస్ఫూర్తితో బంధువులకు ఫోను ద్వారా విషయాన్ని చేరవేశారు వెంటనే బంధువులు అక్కడికి చేరుకొని గాయాలైన వారిని అపోలో హాస్పిటల్కు తరలించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్న చిన్నారిని పాఠశాల నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వినోద పాల్గొన్నారు.




# టీ -మీడియా క్యాలెండర్ ని ఆవిష్కరించిన

## చిన్నంబావి మండల తహసీల్దార్ శ్రీనివాస్


**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలోని తాహాశీల్దార్ కార్యాలయంలో టీ – మీడియా క్యాలెండర్ ని తాహాశీల్దార్ శ్రీనివాస్ చేతుల మీదగా ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా తాహాశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అనేక సమస్యలను మంచి మంచి కథనాలను టీ– మీడియా తెలుగు దినపత్రికలో ప్రచురించి ప్రజల ఆదరాభిమన్నలను పొందాలన్నారు. ప్రజలకి ప్రభుత్వానికి మధ్య వారిదిగా పాత్రికేయులు పత్రికలలో మంచి కథనాలు అందించి పాఠకుల మన్నలను పొందాలన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చిన్నంబావి మండల తాహసిల్దార్ శ్రీనివాస్, మండల గిర్ధవర్ రాములు, జయవర్ధన్, టీ మీడియా తెలుగు దినపత్రిక పాత్రికేయులు రమేష్ నాయుడు, వివిధ పత్రికల విలేకరులు యస్. శ్రీనివాసులు, తగరం కురుమయ్య, బీ. జయ రాములు, కే.శివకృష్ణ, తాహసిల్దార్ కార్యాలయ సిబ్బంది




# వైన్ షాపులపై సిండికేట్ మాయాజాలం........?





బెల్ట్ షాపులకు ఒక్కసారిగా

పెరిగిన కమిషన్.

మందుబాబులపై పెరుగుతున్న భారం.

వైన్ షాపుల్లో దొరకని బ్రాండ్ల బెల్ట్ షాపుల్లో ఎలా దొరుకుతున్నాయి..?

ఫ్రెండ్లీ బెల్ట్ షాపులకే సరఫరా..?

మద్యం వ్యాపారంలో

కొత్త ఆరోపణలు..

మద్యం ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి కుటుంబాలు విలవిల

సిండికేట్ వ్యవస్థ వెనుక నిజాలు

వెలికితీయాలంటూ

మహిళల ఆగ్రహం..

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 09,**

**(నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల వ్యాప్తంగా ఉన్న వైన్ షాపు సిండికేట్ నియంత్రణలో నడుస్తున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. గతంలో బెల్ట్ షాపులకు ఒక్క బాటిల్‌పై కేవలం ఐదు రూపాయల మేర మాత్రమే అదనంగా తీసుకుని సరఫరా చేసేవారని బెల్ట్ షాప్ యాజమాన్యాలు వెల్లడిస్తున్నాయి. అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఏకధాటిగా ఒక్క బాటిల్‌పై ఇరవై రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇంకా కొందరు వైన్ షాపు యజమానులు తమకు అనుకూలంగా ఉన్న "ఫ్రెండ్లీ బెల్ట్ షాపులకు" మాత్రమే మద్యం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఈ కారణంగా బెల్ట్ షాప్ యజమానులు తమ నష్టాన్ని పూడ్చుకునేందుకు వినియోగదారులపై మరో ఇరవై నుంచి ముప్పై రూపాయలు అదనంగా వసూలు చేయాల్సి వస్తోందని వారు వివరిస్తున్నారు. ఫలితంగా నేరుగా మందుబాబుల జేబులపై భారం పడుతోంది. మరో కీలక ప్రశ్న ఏమిటంటే, వైన్ షాపుల్లో దొరకని కొన్ని బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో మాత్రం సులభంగా లభిస్తున్నాయి. ఇది ఎలా సాధ్యమవుతోంది..? ఈ అంశంపై అధికారికంగా ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన సమాధానం లేదు. ఈ వ్యవహారం వెనుక పెద్ద ఎత్తున సిండికేట్ వ్యవస్థ పనిచేస్తోందా..? అనే అనుమానాలు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమాల ప్రభావం ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రంగా పడుతోందని మహిళలు ఆరోపిస్తున్నారు. మద్యం ధరలు పెరగడంతో కుటుంబ ఆదాయం దెబ్బతింటోందని, ఇంటి ఖర్చులు తీరక కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో మద్యం విక్రయాలపై జరుగుతున్న ఈ అవకతవకలపై ఎక్సైజ్ అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని, సిండికేట్ వ్యవస్థను పూర్తిగా వెలికితీయాలని ప్రజలు, మందుబాబులు, మహిళలు ఏకగ్రీవంగా డిమాండ్ చేస్తున్నారు. ప్రశ్నలు ఎన్నో ఉన్నా సమాధానాలు మాత్రం ఇంకా దొరకడం లేదు...?

# కలమడుగు సర్పంచ్ కుమారునికి యూఎస్ఏ కార్నెల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పీహెచ్డీపట్ట తోపాటు బంగారు పథకం స్వీకరణ

**జన్నారం 9 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా పరిధిలోని జన్నారం మండలంలో గల కలమడుగు గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి బొంతల నాగమణి మల్లేష్ దంపతుల కుమారుడు అయిన బొంతల మధుకర్ కు టాటా కార్నెల్ ఇన్స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్ యూఎస్ఏ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రభు ఎల్ పింగళి,ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వాయిస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యల చేతుల మీదుగా సోమవారం పీహెచ్డీ పట్టా తో పాటు బంగారు పతకాన్ని సాధించుకున్నారు. ఈ సందర్భంగా జన్నారం మండలంలోని పలు రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారులు, బంధుమిత్రులు ఆయనను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




# జగిత్యాల ఎంసిహెచ్ లో అండాశయ కణితి తొలగింపు

## నాలుగు గంటలు కష్టపడి ఆపరేషన్ చేసిన డాక్టర్లు

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 09 : ( నేషనలిస్ట్ వాయిస్ )**



జగిత్యాల పట్టణం లో ప్రభుత్వ మాత శిశు ఆసుపత్రి లో సుమారు నాలుగు గంటలపాటు కష్టపడి అరుదైనా ఆపరేషన్ చేసి మహిళా కడుపులోని పెద్ద కణితిని తొలగించి ఆమెను ప్రాణాపాయం నుండి రక్షించారు.జగిత్యాల ప్రభుత్వ మాత, శిశు ఆసుపత్రిలోనీ ఓబీజీ వైద్యులు అరుణ, మాధవిలు 36 వారాల గర్భిణీ పరిమాణనికి అనుగుణంగా ఉన్న ఎడమ అండాశంలో కణితితో ఉన్న 36 ఏళ్ల మహిళా కడుపులో ఉన్న పెద్ద కణితిని అన్వేషత్మాక లాపరోటమి ఆపరేషన్ చేసి తీసివేశారు.మునుపటి 3 లోయర్ –సెగ్మెంట్ సిజెరియన్ విభాగాల చరిత్ర కలిగిన గ్రావిడ 3 ఫారా రోగి ఆసుపత్రిలో చేరగా ప్రభుత్వ డాక్టర్లు అరుణ, మాధవి లు ఎంతో కష్టపడి ఆమెకు ప్రాణాంతకశీగా ఉన్న కణితిని శస్త్ర చికిత్స చేసి తొలగించి రోగినీ బ్రతికించిన సంఘటన పట్ల కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది డాక్టర్లను అభినందించారు. కడుపులోంచి తొలగించిన కణితి నిర్ధారణ కోసం హిస్టోపాథాలాజికల్ పరీక్ష కోసం పంపించినట్లు డాక్టర్లు అరుణ, మాధవిలు తెలిపారు.



# గ్రామంలో ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్

**చిట్యాల ఫిబ్రవరి 9 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సోమవారం రోజున గ్రామ సర్పంచ్ నక్క భాస్కర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు వలస వెళ్లకుండా గ్రామంలో ఉపాధి పొందేలా కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం 2006లో ఈ పథకాన్ని ప్రారంభించిందన ఇప్పటివరకు గ్రామాల్లో కూలీలకు వంద రోజుల పని కల్పిస్తూ గ్రామాల్లో వలసలను నివారిస్తూ పనులు కల్పిస్తున్నారని అన్నారు గ్రామంలో కూలీలందరూ వందరోజుల ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పనిచేసి లబ్ధి పొందాలని వారు అన్నారు గ్రామంలోని కూలీలందరూ అధిక సంఖ్యలో ఉపాధి హామీ పని కి హాజరై గ్రామాల్లో రైతులకు ఉపయోగపడే పనులు చేసుకోవాలని కోరారు అధికారులు కూలీలకు పనిచసిన డబ్బులను ఎప్పటికప్పుడు కూలీలకు అందే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డి రాములు పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ సీనియర్ మేట్ పెండల రాజు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు



# 15వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చొప్పరి అంజలి అరుణ్ కుమార్ భారీ ర్యాలీ

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-09 నేషనలిస్ట్ వాయిస్**

కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ ఎన్నికల్లో పదిహేనవ వార్డు బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చొప్పరి అంజలి అరుణ్ కుమార్ సోమవారం వార్డులో భారీ ర్యాలీ నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నిష్కల్మషం లేని వ్యక్తిగా రాజకీయంగా సేవ చేయాలన్న దృక్పథంతో వస్తున్నామని, డబ్బుతో పని లేకుండా, ప్రజాసేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నామని, ఆదరించి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు పారిశుధ్యం త్రాగునీరు విద్య వైద్యం తో పాటు మహిళలకు ఉపాధి అవకాశాలపై కృషి చేస్తామన్నారు. పదిహేనవ వార్డులో కారు గుర్తు విజయం ఖాయమని వారు తమ ఆశాభావాలను వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో మొలుగూరి అంజయ్య గౌడ్, ఫకీర్ యాదవ్, గట్టు శీను, పురం రమణ, వేయిగండ్ల నరేందర్, వడాల శేఖర్, చొప్పరి సాయి కుమార్, చొప్పరి వంశీ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# పూజారి జ్యోతి ఈవెంట్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక సందడి

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మ్యూజిక్ డైరెక్టర్ గంటా రమేష్

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 09, (నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం గుట్ట మల్లారంలో హనుమాన్ ఫంక్షన్ హాల్లో గాన గంధర్వులు, పద్మ శ్రీ ఎస్ పి బాలసుబ్రమణ్యం గారి స్మృతిలో వారిని స్మరించుకుంటూ..బాలు గారి మెలోడీ పాటలతో చిత్రగానాలహరి.. కార్యక్రమాన్ని. ప్రముఖ గాయని,తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్, తెలుగు బుక్ ఆఫ్ ది రికార్డ్ గ్రహీత పూజారి జ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పది గంటలకు ప్రముఖ సినీ సంగీత దర్శకులు గంటా రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు... సుమారు ఎనభై మంది గాయని గాయకులు పాల్గొని రాత్రి తొమ్మిది గంటల వరకు ఈ సంగీత విభావరి కొనసాగింది...ఈ కార్యక్రమానికి హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, వెంకటాపురం, భద్రాచలం, పాల్వంచ, ఇల్లందు నుండి వచ్చి అనేక పాటలతో బాలు గారిని స్మరించుకుంటూ వారి గాత్రాలతో శ్రోతలను మైమరిపించారు.. అనంతరం అతిధులుగా వచ్చిన సంగీత డైరెక్టర్ గంటా రమేష్, వాసంతి క్రియొషన్స్ నిర్వాహకులు, ఇన్స్టాగ్రామ్ ఫేమ్ వాసంతి, ఆరీఫా రోషిని వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు ఆరీఫా మెహరాజ్, ప్రముఖ న్యాయవాది కవిత,మాట్లాడుతూ... జ్యోతి ఈవెంట్స్ పేరుతో మణుగూరు పట్టణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం చాలా గర్వకారణమని, ఒక మహిళ ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం,ఇంతమంది గాయని గాయకులను ఒకే వేదిక కు పరిచయం చేయడం అనేది చాలా కష్టంతో కూడుకున్న పరిస్థితి అని పలువురు ప్రశంసించారు.. అలాగే ఈ మండలమే కాదు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న నూతన గాయకులకు ఇటువంటి చక్కటి అవకాశాలు కల్పించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని బయటకు తేవాలని కోరారు...ఈ గానలహరి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క గాయని, గాయకులను శాలువాతో సత్కరించి, మెమంటో అందజేశారు... ఇంకా మరెన్నో ఈవెంట్స్ చేయాలని పూజారి జ్యోతి సినిమాలో పాటలు పాడే అవకాశం రావాలని పలువురు కోరగా వెంటనే స్పందించిన సంగీత దర్శకులు అటువంటి అవకాశం నేను త్వరలో కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మహిళా సంఘాల నాయుకులు, గాయని, గాయకులు సిద్దెల తిరుమల రావు,ఐటీసీ నుండి వెంకటేశ్వరావు, సబితా,గద్దల నాగేశ్వరరావు, వెంకట నర్సయ్య, మొహేష్, ఖాసీం, రసూల్, తదితరులు పాల్గొన్నారు.








# జిల్లా కిసాన్ సెల్ ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు కీ సన్మానం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్, ఫిబ్రవరి 9.**

బయ్యారం మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావును మహబూబాబాద్ జిల్లా కిసాన్ సెల్ ప్రధానకార్యదర్శిగా నియమించిన సందర్భంగా మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తన క్యాంప్ కార్యాలయంలో పెద్దినేనిని వెంకటేశ్వరరావు ని షాలువాతో ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ లీగల్ అడ్వైజర్ గుగులోత్ కిషన్ నాయక్,మాజీ సొసైటీ డైరెక్టర్ జూలకంటి సీతరామ్ రెడ్డి,బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,నందగిరి భద్రయ్య,రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# కుమ్మరి కులస్తులను ప్రజాప్రతినిధులుగా గెలిపించాలి

- బిసి కులాల మధ్య ఐక్యత ఏర్పడిరాజకీయంగా అన్ని కులాలకు ప్రాధాన్యత ఏర్పడాలి
- సమ సమాజ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించాలి.
- తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం మాజీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు సీనియర్ బీ సీ నాయకులు కోడూరి చంద్రయ్య.

**జన్నారం 9 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్ )**



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాల ప్రజలు కుమ్మరులను ప్రజాప్రతినిధులుగా గెలిపించడానికి కృషి చేయాలని,అలాగే కులాల మధ్య ఐక్యత ఏర్పరచుకొని రాజ కీయంగా అన్ని కులాలు ఎదగాలని,కుమ్మరి కులస్తులు కూడా బీసీ కులాల అభ్యర్థులకే ఓట్లు వేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘంమాజీ గౌరవ అధ్యక్షుడు, సీనియర్ బీసీ నాయకులు కోడూరి చంద్రయ్య కోరారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అనేక కులాల విద్యావంతులు కుమ్మరి కులం నుండి ఈ 78 ఏళ్లుగా మన తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా ఎంపీగా ఎమ్మెల్సీగా ప్రత్యక్షంగా ఎన్నికలలో గెలిచిన సందర్భాలు లేవని,కుమ్మరి కులస్తులలో భారీగా డబ్బు సంపాదించి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే స్థితిలో లేనందున అసెంబ్లీ,పార్లమెంట్లలో అడుగుపెట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా కుమ్మర కులస్తులే కాకుండాఅనేక కులాల వారు ప్రజా ప్రతి నిధులుగా గెలిచి అసెంబ్లీ పార్ల మెంటులలో అడుగు పెట్టని కులాల వారిని అన్ని కులాల ప్రజలుఆదరించాలన్నారు. ఈ నెల 11న జరగబోతున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో కౌన్సిలర్లుగా కార్పొరేటర్లుగా గెలిపించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం తరపున కోరుతున్నామన్నారు.ఈ విధంగా అసెంబ్లీ పార్లమెంటులో అడుగుపెట్టని కులాల వారిని ఆదరించవలసిన అవసరము అన్ని కులాల వారికి ఉన్నదని,అన్ని కులాల వారు కూడా అసెంబ్లీ పార్లమెంటులలో ప్రవేశించాలని, దానికి అన్ని కులాల వారు సహకరించాలన్నారు.సమ సమాజ నిర్మాణం జరగటానికి ఇది ఒక అవకాశం గా తీసుకోవాలిని,. కులాల మధ్య ఐక్యత ఏర్పడినప్పుడే మన సమాజం అభివృద్ధి చెందుతుందని, లేకుంటే ! కొన్ని కులాల వారే మనందరిని శాసించే అవకాశం వాళ్లకు ఇచ్చినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనాకుమ్మరి కులస్తులను కార్పోరేటర్లుగా, కౌన్సిలర్లుగా గెలిపించాలని ఈ సందర్భంగా అన్ని కులాల ఓటర్లనికోరారు.

# ఆదిలాబాద్ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి

- వక్ఫ్ బోర్డు చైర్మన్ శ్రీ సయ్యద్ అజ్మత్ హుస్సేన్,డీసీసీ ప్రెసిడెంట్ నరేష్ జాదవ్

**జన్నారం 9 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)**

ఆదిలాబాద్ పట్టణ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని,వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ హుస్సేన్, డీసీసీ ప్రెసిడెంట్ డా. నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు. డీసీసీ ప్రెసిడెంట్ డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. ఈ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 36 నుండి 39 స్థానాలు మంచి మెజారిటీ తో కైవసం చేసుకుంటుందని మున్సిపల్ చైర్మన్ సీటును కూడా తామే సొంతం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఇప్పటికే 5 అమలు చేశామని ఇక మహిళల కోసం 2500/ నగదు పథకం త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రం లోనే మోడల్ మున్సిపాలిటీ గా ఆదిలాబాద్ ను తీర్చిదిద్దుతామన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలలో 49 స్థానాలకు గాను 30 స్థానాలు మహిళా అభ్యర్థులకే కేటాయించామన్నారు. అలాగే 75 శాతం స్థానాలు బీసీ లకు కేటాయించి సామజిక న్యాయం, సమ న్యాయం పాటించిన ఘనత తమదేనన్నారు.ఆదిలాబాద్ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. అనంతరం వక్ఫ్ బోర్డు చైర్మన్ శ్రీ సయ్యద్ అజ్మత్ హుస్సేన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పని చేసే పార్టీ అని ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. గడిచిన పదేళ్లలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆదిలాబాద్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందని, అసలు ఎటువంటి ప్రగతి జరగలేదని మండిపడ్డారు. అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా వార్షిక బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి చూపిందని, అభివృద్ధిలో విఫలమైన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందుకు వస్తున్నారని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే 'చేతల ప్రభుత్వం' అని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తూ సంక్షేమ పథకాలను పేదలకు చేరువ చేస్తున్నామని వివరించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే, ఆదిలాబాద్‌ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి,ఇచ్చోడా మార్కెట్ చైర్మన్ కుమరం కోటేష్ గారు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బూర్గుల మల్లేష్, ఏలేటి అశ్విన్ రెడ్డి,తుల అరుణ్, గుడి హత్నూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కరుణాకర్, తొడసం దౌలత్ రావు,కౌడాలా సంతోష్ గారు, రాజ్ ముహమ్మద్ లతోపాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో చనిపోయిన తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మిత్ర బృందం

**చిట్యాల ఫిబ్రవరి 9 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలంలోని నైన్ పాక గ్రామంలో సలుపాల మొండి కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా మృతుడికి ఇద్దరు కుమారులు భార్య ఉండగా వారికి 2007 సంవత్సరంలోని పదవ తరగతి చదువుకున్న మిత్రులు అందరూ కలిసి మిత్రుని కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందించారు మృతుని కుటుంబానికి ఇక ముందు ముందు తోడుంటామని కుటుంబానికి మనోధైర్యం భరోసా కల్పించారు తమతో చదువుకొని రోడ్డు ప్రమాదంలో మిత్రుడు మొండి చనిపోవడం బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో 2007 పదవ తరగతి మిత్ర బృందం పాల్గొన్నారు

# నిరుపయోగంగా మంచినీటి వాటర్ ట్యాంక్

**పెద్దఅడిశర్లపల్లి ఫిబ్రవరి09 (నేషనలిస్ట్ వాయిస్)**




పీ.ఏ.పల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్ గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన మంచి నీటి ట్యాంకును పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. అంగడిపేటలో అన్ని వసతులు ఉన్నప్పటికీ కూడా అధికారులు చూసి చూడనట్లు చూస్తున్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు లక్షల వ్యాయంతో మంచినీటి వాటర్ ట్యాంక్ ను నిర్మించారు. పైపులు కలెక్షన్లు కూడా అమర్చేసి వదిలేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిరుపయోగంగా మారి దర్శన మిస్తుంది. నిత్యం చుట్టూ ప్రక్కల నుండి 50 గ్రామాల నుండి అంగడిపేట ఎక్స్ రోడ్ లో ఎప్పుడు రద్దీగా ఉంటుంది. కానీ చుక్క వాటర్ కూడా దొరక ప్రజలు అల్లాడుతూ ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ప్లాంట్ అతి సమీపంలో రంగారెడ్డిగూడెంలో ఉన్నప్పటికీ ఒక చుక్క త్రాగునీరు దొరకక పోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వేసవికాలం రావడంతో నీళ్లను కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నిరుపయోగంలో ఉన్న మంచి నీటి వాటర్ ట్యాంకు ద్వారా వినియోగంలోకి తీసుకొచ్చి నిత్యం ప్రజలకు అందుబాటులో నీళ్లు ఉండేటట్లు ఏర్పాట్లు చేసి ప్రజలకు మంచినీళ్ళు అందించాలని కోరుతున్నారు.

# తాడిశెట్టి రాజయ్య ప్రథమ వర్ధంతి నివాళులు!

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 9: నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తాడిశెట్టి రాజయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ సర్పంచ్ బంగారి రమేష్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, ఇప్పలపల్లి సర్పంచ్ రామచంద్ర రెడ్డి, వార్డు సభ్యుడు కానుగంటి రాజేందర్ పాల్గొని తాడిశెట్టి రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, గ్రామాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.తాడిశెట్టి రాజయ్య ప్రజల మధ్య మమేకమై పనిచేస్తూ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేశారని, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని వారు తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఎల్లప్పుడూ తమ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.




# అభివృద్ధి.. ఆధ్యాత్మికం.. ఆదర్శం

## మున్సిపల్ ప్రచారంలో బండి సంజయ్ 'త్రిశూల వ్యూహం

**కరీంనగర్, 09 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగియడంతో కరీంనగర్ రాజకీయ చిత్రం స్పష్టమైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు గుర్రాన్ని ఒంటి చేత్తో నడిపించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రచార సరళిలో అగ్రభాగాన నిలిచారు. అభివృద్ధి, ఆధ్యాత్మికం, ఆదర్శవంతమైన పాలన అనే మూడు ప్రధాన అంశాలతో ఆయన ప్రజల్లోకి వెళ్లి భారీ స్పందన రాబట్టారు.

**అభ్యర్థుల గెలుపు బాధ్యత భుజాన వేసుకుని:**

ఒక సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన బండి సంజయ్, ఈ ఎన్నికల్లోనూ అదే నిబద్ధతను చాటుకున్నారు. బీజేపీ తరపున పోటీ చేసిన అభ్యర్థుల్లో 90 శాతం మంది సామాన్య, మధ్యతరగతి వారే కావడంతో.. వారి ఆర్థిక పరిస్థితిని గమనించి నామినేషన్ డిపాజిట్ల నుండి ప్రచార సామాగ్రి వరకు అన్నింటా తానే అండగా నిలిచారు. కార్యకర్తలను ప్రజాప్రతినిధులుగా చూడాలనే తపనతో రాత్రింబవళ్లు శ్రమించిన తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

**విభిన్నమైన ప్రచార ఎజెండా:**

అభివృద్ధి నినాదం: మోదీ ప్రభుత్వం కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం ఇచ్చిన నిధులు, తాను కేంద్రాన్ని ఒప్పించి తెచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధిని సాక్ష్యాధారాలతో ప్రజలకు వివరించారు.

. ఆధ్యాత్మిక చింతన: కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, ఆధ్యాత్మికతను పెంపొందించేలా వెనుకబడిన ఆలయాల అభివృద్ధికి, అవసరమైన చోట కొత్త ఆలయాల నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఆదర్శవంతమైన పాలన: మేయర్, చైర్మన్ పీఠాలను బీజేపీకి అప్పగిస్తే అవినీతి, భూకబ్జాదారుల అంతు చూస్తానని, కరీంనగర్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తానని భరోసా ఇచ్చారు.

**ఆత్మరక్షణలో ప్రత్యర్థి పార్టీలు:**

బండి సంజయ్ వ్యూహాల దెబ్బకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా వెనుకబడిపోయాయి. కాంగ్రెస్ లో వర్గ పోరు వేధిస్తుంటే, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత బీజేపీలో చేరుతామంటూ ఓట్లు అభ్యర్థించడం విశేషం. ఏ బ్యాక్ గ్రౌండ్ లేని కార్యకర్తలను గెలిపించేందుకు కేంద్ర



మంత్రి స్వయంగా గల్లీ గల్లీలో కాలికి బలపం కట్టుకుని తిరగడం చూసి.. "కార్యకర్తల పట్ల ఇంతటి ప్రేమ ఉన్న నాయకుడిని చూడలేదు.. శభాష్ సంజయన్న" అంటూ ప్రజలు వేనోళ్ల పొగుడుతున్నారు. ప్రచార గడువు ముగిసినప్పటికీ, పోల్ మేనేజ్ మెంట్ పై ప్రత్యేక దృష్టి పెట్టిన బండి సంజయ్, ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ తో పాటు జిల్లాలోని మున్సిపాలిటీల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# నేడు శంషాబాద్ లోని వివిధ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

## మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేత

**శంషాబాద్. ఫిబ్రవరి 9. నేషనలిస్ట్ వాయిస్.**

శంషాబాద్ మండలంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సబ్ స్టేషన్ల మెయింటెనెన్స్ కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని పెద్ద షాపూర్ ఏ ఈ సురేష్ రెడ్డి తెలిపారు. నర్కుడ సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు

**విద్యుత్ సరఫరా నిలిపివేయబడే ప్రాంతాలు:**

కాచారం, వర్ధమాన్ కళాశాల, సుల్తాన్‌పల్లి, కవ్వగూడ, నర్కుడ, అమ్మపల్లి, చౌదర్‌గూడ. పద్మావతి ఫంక్షన్ హాల్ రోడ్డులో మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వివరించారు.మధ్యాహ్నం ష:మల్కారం సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడే ప్రాంతాలు:మల్కారం, కెబి దొడ్డి, నానాజీపూర్, రాయన్నగూడ, కవేలిగూడ, రామంజపూర్, రామంజపూర్ తండా, బోటిగూడ గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది .

# ఎంపీ బలరాం నాయక్ ని కలిసిన బయ్యారం కాంగ్రెస్ నాయకులు

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 9.**

ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ గా పార్వతి గెలుపొందారు.ఈ సందర్భంగా తిరుమల చంద్రారెడ్డి,వేల్పుల శ్రీనివాస్,సర్పంచ్ పార్వతి,బరిగేల ఉపేందర్ మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ నీ ఎంపీ క్యాంప్ ఆఫీస్ లో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.గెలిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మాలోత్ పార్వతి నీ ఎంపీ అభినందించారు.రాబోయే ఎంపిటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు ఐక్యమత్యంతో పని చేస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయనీ సూచించారు.ప్రజలు ఇచ్చిన పదవులను నిస్వార్థంగా పని చేసి అటు ప్రజల్లో మీరు వ్యక్తిగతంగా పలుకుబడిని పెంచుకోవడంతో పాటు పార్టీ ప్రతిష్ట పెరుగుతుందనీ సూచన ఇచ్చారన్నారు.ఈ సందర్భంగా ఎంపీ నిధుల నుండి బాలాజీపేట పంచాయతీ అభివృద్ధి కీ నిధులు మంజూరు చెయ్యాలని ఎంపీ నీ సర్పంచ్ కోరారు.



# ఒక్క ఓటు ఐదేళ్ల భవిష్యత్తు!

## - కౌన్సిలర్ గా గెలిపిస్తే ఇచ్చిన హామీలు నెరవేరుస్తా!!

## - తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గొట్టం మహేష్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-09 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గోట్టం మహేష్ నా సొంత ఖర్చులతో కొన్ని పథకాలు నేను కౌన్సిలర్ గా గెలుపొందిన తర్వాత అమలు చేస్తానని ఇష్టపూర్వకంగా హామీ ఇవ్వడం జరిగింది. వార్డులో ఉన్న ప్రతి ఆడ పిల్ల వివాహానికి ఇరవై ఐదు వేల పదహారు రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తానని,అలాగే ఆడబిడ్డ జన్మిస్తే పదివేల పది వేల పదహారు రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేస్తానని, మగ బిడ్డ జన్మిస్తే ఐదు వేల పదహారు రూపాయలు అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. తొమ్మిదవ వార్డులో కొత్త ఇల్లు కట్టుకునే వారికి నల్ల కలెక్షన్ ఉచితంగా ఇచ్చుట, వార్డులో ఎమర్జెన్సీ ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, డ్రైనేజీ స్వచ్ఛత మంచినీటి సౌకర్యం తదితర కార్యక్రమాలు చేయిస్తానని అంగీకరిస్తున్నానని తెలియజేశారు. హామీలు నెరవేర్చని యెడల నా కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని తొమ్మిదవ వార్డు ప్రజలకు రాతపూర్వకంగా వ్రాసి ఇస్తున్నానన్నారు. వార్డు ప్రజలందరూ సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గొట్టం మహేష్ తెలిపారు.ఆలోచించి ఓటు వేయండి, నిత్యం వార్డులో ఉండి స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న వారిని కౌన్సిలర్ గా ఎంచుకోండి. ప్రజాస్వామ్య శైలి అభివృద్ధికి ఓటు. పార్టీకి కాదు, ప్రజలకు పని చేసే వ్యక్తికి ఓటు. సమస్యలు తెలిసిన వాడిని మీ నిజమైన కౌన్సిలర్, స్వార్థానికి కాదు–సేవకు ఓటు నిత్యం వార్డ్ లో ఉండి ప్రజా సమస్యలు తెలిసిన వాడికే ఓటు వేయండి. ఓటరు మహాశయులారా మీరు వేసే ఓటు ఐదేళ్ల గ్రహచారం కాకూడదు ఓటర్లారా ఒక్కసారి ఆలోచించండి మీ అమూల్యమైన ఓటు భవిష్యత్తు పైన ఆధారం మంచి వ్యక్తికే మీ అమూల్యమైన ఓటు మన అభివృద్ధికి భవిష్యత్తు కావాలి మన చేతుల్లోనే ఉంది., ఐదేళ్ల పాటు మీకుఅందుబాటులో ఉండే వారికి మాత్రమే ఓటు వేయండని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంపల్లి రాజశేఖర్, గుంజపడుగు హరిప్రసాద్, సర్పంచ్ పొన్నం అనిల్, గుండా శ్రీకాంత్, గొట్టం స్వప్న, అంజయ్య అమృతమ్మ, రాజు గొట్టం శ్రీనివాస్ శ్రీ గిరి శ్రీనివాస్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





# 2,3 వార్డులలో విస్తృత ప్రచారం చేస్తున్న కారు గుర్తు అభ్యర్థులు

## విజయం వైపు దూసుకుపోతున్న కారు

## 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుమ్మరి పద్మ శేఖర్

## 3వ వార్డు అభ్యర్థి బండారు వెంకటరమణ చంద్రశేఖర్

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆశీస్సులతో బలపరిచిన అభ్యర్థులు, చుక్కయపల్లి గ్రామ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుమ్మరి పద్మ శేఖర్, 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బండారు వెంకటరమణ చంద్రశేఖర్, గ్రామ పురవీధుల గుండా ప్రచారం చేస్తూ తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వేయించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకు, పాదాభివందనం చేస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని వేడుకోవడం జరిగింది. దీనికి ప్రతి స్పందనగా ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ఓటర్లు మహిళలు రైతులు యువకులు, పెద్ద ఎత్తున నీరాజానాలు పలుకుతూ, కచ్చితంగా ఈసారి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఓటర్లు హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ ఓటర్లు ప్రతిస్పందనగా స్పందిస్తూ ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత హామీలను నమ్మి ఓటు వేసినందుకు చాలా మోసపోయాం కాబట్టి ఈసారి కచ్చితంగా మా అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి 2వ వార్డు, 3వ వార్డు అభ్యర్థులను కచ్చితంగా గెలిపిస్తామని గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో చెప్పడం చాలా సంతోషకరమైన విషయమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆనందం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, హామీలు పేరుతో గద్దెనెక్కిన సంగతి అందరికీ తెలిసిన విషయమే ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజానీకాన్ని మోసం చేస్తూ వస్తున్నందుకు, ఈ మునిసిపల్ ఎన్నికల్లో కచ్చితంగా అధికార పార్టీకి బుద్ధి చెబుతామని, గ్రామ ప్రజలకు తెలియజేస్తూ! కారు గుర్తుపై ఓటు వేసి ఖచ్చితంగా 2వ వార్డు అభ్యర్థి కుమ్మరి పద్మ శేఖర్ ను, 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బండారు వెంకటరమణ చంద్రశేఖర్ ను కచ్చితంగా గెలిపిస్తామని చెప్పడం జరిగింది. కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో మన గ్రామానికి ఎంతో మేలు జరిగిందని, ఇంకా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల మైన మేము గెలిస్తే, చుక్కయపల్లి గ్రామాన్ని ఇంకా అభివృద్ధి





పథంలోకి తీసుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 2వ వార్డ్, 3వ వార్డ్, కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ, తాజా, ప్రజా ప్రతినిధులు పసుపుల రామకృష్ణ, రాజు యాదవ్, చిన్నంబావి మండల సీనియర్ నాయకులు, రాజేశ్వర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి సార్, మాజీ ఉప సర్పంచ్ ఆనంద్ యాదవ్, తగరం ఆటో కురుమయ్య, చుక్కాయిపల్లి 2వ,3వ వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొంటూన్నారు.

# పారిశుద్ధ్య పనులపై ప్రజల ఆగ్రహం

## పారిశుద్ధ్య నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు...

## చెత్త కుప్పలుగా మారిన గ్రామ వీధులు ప్రజల ఆరోపణలు.

## మండలంలో పారిశుద్ధ్య పనులు అస్తవ్యస్తం

## డ్రైనేజీలు శుభ్రం కాక ప్రజలు ఇబ్బందులు

## పారిశుద్ధ్య పనులపై అధికారుల నిర్లక్ష్యమా?

## దోమల బెడదతో మండల ప్రజల ఆవేదన

## పారిశుద్ధ్య లోపాలతో ఆరోగ్య సమస్యల ముప్పు...

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 09, (నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పలు గ్రామా పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు తీవ్ర నిర్లక్ష్యంగా జరుగుతున్నాయంటూ ప్రజల నుంచి ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి. గ్రామ వీధుల్లో చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం, మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నివాస ప్రాంతాల్లో దుర్వాసనతో పాటు దోమల బెడద అధికమై, చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది సమయానికి విధులు నిర్వహించడం లేదని, చెత్త సేకరణ వాహనాలు రోజూ వారిగా రాకపోవడంతో చెత్త కుప్పలుగా మారుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ లోపించిందని, పలు మార్లు పిర్యాదులు చేసినా స్పందన లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తక్షణమే పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని, డ్రైనేజీల శుభ్రత, చెత్త తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. నిర్లక్ష్యం కొనసాగితే ఆందోళనలకు దిగుతామని కొందరు హెచ్చరిస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని



ప్రజలు ఆశిస్తున్నారు...

# హైదరాబాద్‌లో భారత్ ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

## - డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ పరిశోధనకు దోహదం

**కాప్రా నేషనలిస్ట్ వాయిస్**

డ్యూచెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీపై పరిశోధనను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో భారత్ ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కాప్రాలో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మైసూరు లోని జె ఎస్ ఎస్ ఆసుపత్రి, జె ఎస్ ఎస్ మెడికల్ కాలేజ్, జె ఎస్ ఎస్ ఉన్నత విద్యా పరిశోధనా అకాడమీ సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీగా నిర్ధారణ అయిన పిల్లలు మరియు వారి తల్లులు పాల్గొన్నారు. పరిశోధనలో భాగంగా రక్త నమూనాలు సేకరించి, డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీకి సంబంధించిన జీవ సూచికల గుర్తింపు ప్రాజెక్ట్ కోసం వినియోగించారు. ఈ నమూనాలను జె.ఎస్.ఎస్ బృందం పరిశీలిస్తూ, వ్యాధిపై అవగాహన పెంపొందించడం, నిర్వహణలో మెరుగైన విధానాలు అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తోంది. వైద్య పరిశోధనతో పాటు, ఈ శిబిరం కుటుంబాలకు పరస్పరం కలుసుకునే, అనుభవాలను పంచుకునే వేదికగా నిలిచింది. అనుభవం గల తల్లిదండ్రులు కొత్తగా ఈ సమస్యను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేసి ధైర్యం నింపారు. దీంతో డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీతో బాధపడుతున్న కుటుంబాల మధ్య ఐక్యత, పరస్పర సహకారం మరింత బలపడింది. ఈ కార్యక్రమానికి తమ విలువైన సమయాన్ని కేటాయించి, అనుభవాలను పంచుకున్న రోగులు, తల్లిదండ్రులకు భారత్ ఎండీ ఫౌండేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తమ కార్యక్రమాలకు అసలైన బలం తాము నిర్మిస్తున్న సమాజమేనని సంస్థ పేర్కొంది. ఈ కార్యక్రమం విజయవంతానికి అంకితభావంతో పనిచేసిన స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డ్యూషెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ జీవ సూచికల పరిశోధనను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, కుటుంబాలు ఒకరికొకరు బలం చేకూర్చుకునే వేదికగా ఈ వైద్య శిబిరం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సువేత, రితికా చోర్డియా, తన్మయి, చరణ్, సాయి అనురాగ్, సుప్రజ నమాల, రమేష్ యాదవ్, ఆశ్రిత గంటి, మహేశ్రీ అయ్యగారి, సహితి వడ్లమాని, ప్రణతి కర్ర, పల్లవి నాగలక్ష్మి ఆలూరి, నవ్య ఈగా, వెంకట్ రెడ్డి, నదీర్ అమాన్, మహేశ్ ఈగా తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 24న “ఛలో సెక్రటేరియట్” టిజిఎస్ ఆర్టీసి జెఎసి పిలుపు

**సికింద్రాబాద్ నేషనలిస్ట్ వాయిస్**

ఈరోజు ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఏసి అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగిందిలి ఈ సమావేశానికి జెఏసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో–కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై ప్రసంగిస్తూ ఆర్టీసి కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుండి జెఏసి ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మరియు మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ హామీల అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసిని విస్తరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా వాటిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారులిఆర్టీసి కార్మికులపై ఈ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, ఇంకా ఎంతకాలం ఈ బాధలు, కష్టాలు కార్మికులు అనుభవించాలని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికులలో రోజు రోజుకూ అసంతృప్తి, వ్యతిరేకత తీవ్రరూపం దాలుస్తున్నాయని, అందులో భాగంగా జెఏసి నాయకత్వం ఫిబ్రవరి 24న “ఛలో సెక్రటేరియట్” కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని తెలిపారులికావున కార్మికవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి పెద్దయెత్తున తరలివచ్చి “ఛలో సెక్రటేరియట్” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సి.ఎన్.కృష్ణ–ఎన్.ఎం.యు, జె.రాఘవులు–ఈయు, ఎన్.బాల్ రెడ్డి–ఈయు, ఎన్.బుద్ధ విశాల్–బికెయు, ఎం.ఎ.మజీద్‌ఈయు, డి.రాంచందర్–బిడబ్ల్యుయు, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 2,3 వార్డులలో కారు జోరు హుషారు - హస్తం గుర్తు బేజారు

విజయం వైపు దూసుకుపోతున్న కారు

2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుమ్మరి పద్మ శేఖర్

3వ వార్డు అభ్యర్థి బండారు వెంకటరమణ చంద్రశేఖర్

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆశీస్సులతో బలపరిచిన అభ్యర్థులు, చుక్కయపల్లి గ్రామ 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుమ్మరి పద్మ శేఖర్, 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బండారు వెంకటరమణ చంద్రశేఖర్, గ్రామ పురవీధుల గుండా ప్రచారం చేస్తూ తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వేయించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ ప్రతి ఒక్క ఓటర్ మహాశయులకు, పాదాభివందనం చేస్తూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని వేడుకోవడం జరిగింది. దీనికి ప్రతి స్పందనగా ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామ ఓటర్లు మహిళలు రైతులు యువకులు, పెద్ద ఎత్తున నీరాజానాలు పలుకుతూ, కచ్చితంగా ఈసారి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఓటర్లు హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ ఓటర్లు ప్రతిస్పందనగా స్పందిస్తూ ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత హామీలను నమ్మి ఓటు వేసినందుకు చాలా మోసపోయాం కాబట్టి ఈసారి కచ్చితంగా మా అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి 2వ వార్డు, 3వ వార్డు అభ్యర్థులను కచ్చితంగా గెలిపిస్తామని గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో చెప్పడం చాలా సంతోషకరమైన విషయమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆనందం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, హామీలు పేరుతో గద్దెనెక్కిన సంగతి అందరికీ తెలిసిన విషయమే ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజానీకాన్ని మోసం చేస్తూ వస్తున్నందుకు, ఈ మునిసిపల్ ఎన్నికల్లో కచ్చితంగా అధికార పార్టీకి బుద్ధి చెబుతామని, గ్రామ ప్రజలకు తెలియజేస్తూ! కారు గుర్తుపై ఓటు వేసి ఖచ్చితంగా 2వ వార్డు అభ్యర్థి కుమ్మరి పద్మ శేఖర్ ను, 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బండారు వెంకటరమణ చంద్రశేఖర్ ను కచ్చితంగా గెలిపిస్తామని చెప్పడం జరిగింది. కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలో మన గ్రామానికి ఎంతో మేలు జరిగిందని, ఇంకా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల మైన మేము గెలిస్తే, చుక్కయపల్లి గ్రామాన్ని ఇంకా అభివృద్ధి పథంలోకి తీసుకొని పోయి, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, ప్రతి గల్లీ గల్లీకి ఏర్పాటు చేసి అదే విధంగా ప్రతి రోడ్డు వెంట వీధిలైట్లు ఏర్పాటు చేసే దిశగా మేము ఖచ్చితంగా





కార్యచరణ తీసుకుంటామని దయచేసి మాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని 2వ వార్డు, 3వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు గ్రామ ప్రజలను ఉద్దేశించి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 2వ వార్డ్, 3వ వార్డ్, కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ, తాజా, ప్రజా ప్రతినిధులు చిన్నంబావి మండల సీనియర్ నాయకులు, గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, సర్పంచు నరసింహ, పసుపుల రామకృష్ణ, రాజు యాదవ్, చుక్కాయిపల్లి 2వ,3వ వార్డు సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొంటూన్నారు.

# జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలి

- నిబంధనలు సడలించి పాత పద్ధతినే కొనసాగించా

- తారతమ్యాలు చూపితే సీఎం కార్యాలయం ముట్టడిస్తాం

- టీజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల రామ్ రెడ్డి హెచ్చరిక

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 09, (నేషనలిస్ట్ వాయిస్):**




రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఎలాంటి తారత మ్యాలు చూపకుండా, గతంలో మాదిరి గానే అర్హులైన మీడియా మిత్రులందరికీ వర్తింపజేయాలని తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల రామ్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అశ్వాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి రాకముందు జర్నలిస్టులను కడుపులో పెట్టుకుని చూసుకుంటామని, ఏ ఒక్కరికీ అన్యాయం జరగనివ్వమని చెప్పిన నాయకులు.. నేడు అక్రిడిటేషన్ల విషయంలో కొర్రీలు పెట్టడం సరికాదని విమర్శించారు. పగలు, రాత్రి తేడా లేకుండా ప్రాణాలకు తెగించి వార్తా సేకరణ కోసం శ్రమిస్తున్న క్షేత్రస్థాయి విలేకరుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. ప్రస్తుత నిబంధనలు మార్చి, చిన్న, పెద్ద మీడియా సంస్థలనే తేడా లేకుండా జర్నలిస్టులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. దీనిలో భాగంగా రానున్న రోజుల్లో జర్నలిస్టులందరినీ ఏకం చేసి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించడానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు.

# పాల్మాకులలో అమ్మవారిని దర్శించుకున్న ప్రకాష్ గౌడ్

**శంషాబాద్. ఫిబ్రవరి 9. నేషనలిస్ట్ వాయిస్ .**

పాలమాకుల గ్రామంలోని అమ్మవారి దేవాలయాన్ని స్థానిక సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకున్నారు. గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి సోమవారం విచ్చేసిన ప్రకాష్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువా తో సన్మానించారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ప్రజలు కోరిన కోరికలు తీరుతాయని గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని వారు తెలిపారు . ప్రకాష్ గౌడ్ తో పాటు ఉపసర్పంచ్ గూడెం కుమార్. మాజీ ఉపసర్పంచ్ గుడాల కృష్ణ గౌడ్. స్థానిక నాయకులు పి అశోక్ కుమార్ గౌడ్ . రోళ్ళ ఆంజనేయులు గౌడ్. సుమన్ గ్రామపంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను గెలిపించండి

**తొర్రూరు ఫిబ్రవరి 09(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను గెలిపించాలని భారీ బైక్ ర్యాలీచేశారు. తదుపరి కార్నర్ మీటింగ్ కూరగాయల మార్కెట్ దగ్గర ఏర్పాటు చేశారు.పట్టణ నాయకులు గజమాలతో తమ అభిమాన నాయకురాళ్ల కు పెద్ద ఎత్తున కార్యకర్తలు స్వాగతం పలికారు.తొర్రూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. పాలకుర్తి శాసన సభ్యురాలు , యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లాబ్రుజలు, యువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని కోరారు. కార్నర్ మీటింగ్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు..ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏం చేశారో ముందుగా చెప్పాలి. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన వారు ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదం అని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి,అన్నారు.మున్సిపాలిటీలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి కీలక సమస్యలను కాంగ్రెస్,ప్రభుత్వం,ప్రాధాన్యతగా తీసుకుంటుందని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్రెడ్డి,మాట్లాడుతూ. ప్రజల కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదు అని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మండల నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ ఏకగ్రీవంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సమిష్టిగా పనిచేయాలని అన్నారు..



# 22 వ వార్డు ప్రచారం నిర్వహించిన కుల్ల నర్సింలు

- హెయిర్ కండిషనర్ గుర్తుకే ఓటు వేయండి

- కోతుల బెడద సమస్య తొలగిస్తాను - భారత్ జయహో మెదక్ జిల్లా

**నేషనలిస్ట్ వాయిస్ / మెదక్ ఫిబ్రవరి 9**

మెదక్ జిల్లా మున్సిపాలిటీ పట్టణంలోని 22వ వార్డ్ లో సోమవారం ఇండిపెండెంట్ అభ్యర్థి కుల్ల నర్సింలు , ముమ్మురంగ ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రజలకు గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి పని ఏమీ లేదని, తనను గెలిపిస్తే వార్డులో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని. అతను ప్రజలకు హామీ ఇచ్చారు. తనను భారీ మెజార్టీతో ఓటర్లు హెయిర్ కండిషనర్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని,అతను కోరారు. ఈ ప్రచారంలో అతనితోపాటు వార్డు సభ్యులు అధిక పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# శాంతియుత ఎన్నికల నిర్వహణ కోసం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమలు

**జన్నారం 9 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్ )**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సి పాలిటీలు మరియు మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, చెన్నూర్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి, లక్శెట్టి పేట్ మున్సిపాలిటీలలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనున్న నేపథ్యంలో,పై పేర్కొన్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 9 సాయంత్రం 5:00 గంటల నుండి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఈనెల 13 ఉదయం 8:00 గంటల నుండి కౌంటింగ్,ఫలితాల వెల్లడింపు పూర్తయ్యే వరకు సెక్షన్ 163 బి.ఎన్.ఎస్.ఎస్. యాక్ట్ అమల్లో ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు.ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు,కవ్వింపు చర్యలు,గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటుచేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు,అటవీ అధికారులు,కేంద్ర బలగాలు, హోమ్‌గార్డులు, ఎస్‌పీఓలకు ఈ నిషేధాలు వర్తించవని స్పష్టం చేశారు. చట్టపరమైన అనుమతి లేకుండా ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని, పోలింగ్ కేంద్రాల ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు,కత్తులు, తుపాకులు లేదా ఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని సీపీ తెలిపారు.తాత్కాలిక నిర్మాణాలైన షామియానాలు, పందిళ్లు ఏర్పాటు చేయడానికి కూడా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు.మైకులు, లౌడ్‌స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం,సభలు నిర్వహించడం, ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు.ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు, ప్లకార్డులు,గుర్తులు ప్రదర్శించడం కూడా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.

# పుట్ పాత్ కబ్జాలపై మెహిదిపట్నం సర్కిల్ అధికారుల సీరియస్

**హైదరాబాద్,మెహిదిపట్నం: నేషనలిస్ట్ వాయిస్**

జిహెచ్ఎంసి మెహిదిపట్నం సర్కిల్ పరిధిలో పుట్ పాత్ ల కబ్జాలపై అధికారులు కొరడా జులిపించారు. సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులలో పుట్ పాత్ లు కబ్జా చేసి వ్యాపారాలు నిర్వహించుకోవటంతో రోడ్లపై పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవటం సదా మాములుగా మారింది. కబ్జాలతో రోడ్లు కుదించుకు పోయి ట్రాఫిక్ జామ్ లు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ ఎసిపి బాలానంద స్వామి, సెక్షన్ ఆఫీసర్ సునీత ఆధ్వర్యంలో సోమవారం పుట్ పాత్ ల అక్రమణలపై సీరియస్ అయ్యారు. కబ్జాలతో సమస్యాత్మకంగా మారిన ప్రాంతాలను గుర్తించి కబ్జాలకు చెక్ పెడుతున్నారు. ఇందులో బాగంగానే బడీ మజీద్ నుండి అన్వరులుమ్ కాలేజీ వరకు రోడ్డును అక్రమించి చేపట్టిన కబ్జాలను జెసిబిలతో తొలగించారు. స్థానిక పోలీసుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా ఎసిపి స్వామి మాట్లాడుతూ ఇక ముందు ఎవరైనా రోడ్లు ఆక్రమించి నిర్మాణాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# మండలంలో ఇటుకబట్టిలపై హెచ్ఆర్సీ కేసుపై సంబంధిత అధికారులు విచారణ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 9.**

మండలంలో అనుమతి లేకుండా ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారని మండలానికి చెందిన కొందరు 2022 సంవత్సరంలో హెచ్ఆర్సీలు కేసు వేయగా కేసు దర్యాప్తుల భాగంగా సోమవారం రెవెన్యూ,పంచాయతీ, ఫారెస్ట్,పంచాయతీరాజ్,మైనింగ్,పొల్యూషన్,లేబర్ సంబంధిత జిల్లా, మండల అధికారులు పాల్గొని ఇటుక బట్టీల నిర్వహణను పర్యవేక్షించారు. వారి వద్ద ఉన్న అనుమతి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించినట్లు మండల తాహశీల్దార్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుక బట్టీల నిర్వహణపై అన్ని శాఖల మండల అధికారులు సమగ్ర విచారణ చేపట్టి రిపోర్టును సంబంధిత ఎస్ఆర్సి అధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.ఇటుక బట్టి యాజమాన్యం వారు తమ ఇటుకబట్టీలకు సంబంధించిన అనుమతి పత్రాలతో మండల తహశీల్దార్ కార్యాలయానికి నివేదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల,పొల్యూషన్ ఏఈ సుభాష్ నాయక్,ఇండస్ట్రీస్ జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా పంచాయతీరాజ్ డివిజనల్ అధికారి స్వరూప,ఏటీడీవో కొత్తగూడెం అధికారి భాస్కర్, మైనింగ్ అధికారి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## 15 అవార్డు అభ్యర్థి చెకిలేల నాగరాజు గెలుపు అభివృద్ధికి మలుపు

- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

- టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తొర్రూర్ ఫిబ్రవరి 9 ( నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని 15 అవార్డులో సఖిలేల అలివేణి నాగరాజు గెలుపు అభివృద్ధికి మలుపు అని టిఆర్ఎస్ యువ నాయకులు మణిరాజ్ అన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మీ సమస్యలను అతని సమస్యగా పరిష్కరిస్తారని మాజీ మంత్రి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మణిరాజ్ మాట్లాడుతూ అన్నారు. 9వ వార్డులో అభివృద్ధి చేశామని ప్రజలకు అందుబాటులో ఉన్నామని,రాజకీయంగా,వ్యాపారపరంగా అందరికీ తోడ్పడుతానని ప్రజా సమస్యలను తన సమస్యగా పరిష్కరిస్తానని అన్నారు. తొర్రూర్ వార్డులోని ప్రజలు ఐకమత్యంతో అందరూ కారు గుర్తుకు ఓటు వేసి సఖిలేల అలివేణి నాగరాజు గెలుపుకు తోడ్పడాలని కోరారు.



## బాగిర్తిపల్లి గ్రామంలో మద్యం నిషేధం గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం

- గ్రామ ప్రజలందరూ సహకరించాలి

**నేషనలిస్ట్ వాయిస్/ చిన్న శంకరంపేట ఫిబ్రవరి 9**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని భగీరీతి పల్లి గ్రామపంచాయతీ వాళ్లకవర్గం గ్రామసభ సోమవారం, నిర్వహించారు. గ్రామసభలో గ్రామంలో మద్యం నిషేధంపై గ్రామ సర్పంచ్ సుళ్ళ సావిత్రి పోచయ్య యాదవ్, గ్రామ ప్రజలందరి అధ్యక్షనత పాలకవర్గం తీర్మానం చేశారు. గ్రామంలో త్రాగునీటి సమస్య విద్యుత్ దీపాలు, మురికి కాలువలు,పరిశుభ్రత పనులు, నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో మద్యం నిషేధం పై ఏకగ్రీవ తీర్మానం చేసి గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపుల్లో ద్వారా మద్యం అమ్మితే జరిమానా విధిస్తామని తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని సర్పంచ్ సుళ్ళ సావిత్రి. ఉప సర్పంచ్ ,పెద్ద కంతుల మహేష్, పంచాయతీ కార్యదర్శి, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీలో పర్యటించిన మిషన్ భగీరథ ఈ.ఈ....!!

**పినపాక ప్రతినిధి, 09, (నేషనలిస్ట్ వాయిస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో సోమవారం..మిషన్ భగీరథ ఈ ఈ మల్లేష్ పర్యటించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న వేసవికాలం దృష్ట్యా...నీటి ఎద్దడి లేకుండా గ్రామ ప్రజలు అవసరాలు ఇతరత్రా నీటి వినియోగాలపై స్థానిక సర్పంచ్ మందా నాగరాజు, సమక్షంలో సంబంధిత విద్యా, వైద్య అంగన్వాడీ, గ్రామ సముదాయాలలో ఎలాంటి నీటి ఎద్దడి(కొరత) లేకుండా ప్రజావసరాల దృష్ట్యా ముందస్తుగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో స్థానిక నేతలు మరియు సంబంధిత సిబ్బందికి దిశనిర్దేశం చేస్తున్నాము అన్నారు..ఈ కార్యక్రమంలో.. స్థానిక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ శ్రీ గుండె వెంకన్న, టీపీసీసీ లీగల్ సేల్ జిల్లా కోఆర్డినేటర్ భజన సతీష్ కుమార్, పలు విభాగాల అధికారులు, సంబంధిత సిబ్బంది, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.






# యాభై కోట్ల రూపాయలతో సుల్తానాబాద్ మున్సిపల్ కు నూతన శోభ!!

- నిధులను నియోజకవర్గంలో నీళ్ల పారించినట్లు పారిస్తా

- అంబేద్కర్ విగ్రహం సొంత ఖర్చులతో ఏర్పాటు

- పదిహేను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి

- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-09 నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ పట్టణంలోని పదిహేను వార్డుల అభ్యర్థులతో కలిసి పూసాల ఆరెపల్లి నుండి బైక్ ర్యాలీ నిర్వహించి పలు వార్డుల మీదుగా శ్రీరాంపూర్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో మున్సిపల్ పదిహేను వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి పదిహేను వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిత్యంతో పెద్దపల్లి నియోజకవర్గంలో నీళ్లు పారినట్లు నిధులను పారించానని వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నారన్నారు. తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతం నుంచి అన్ని కార్యాలయాలను తరలించకపోయినా అసమర్ధ పాలనను సాగించిన పార్టీ అని అన్నారు. గత పాలకులు ప్రజలకు చేసింది శూన్యమని పెద్దపల్లి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని సుల్తానాబాద్ మండలం పై సమితి తల్లి ప్రేమను చూపారని పేర్కొన్నారు. తాను అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల కోరిక మేరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నానని సుల్తానాబాద్ లో నాలుగు కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. సుల్తానాబాద్ చెరువు తోపాటు కుంటాలను బతుకమ్మ ఘాటుగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. చెరువును అద్భుతంగా మలచి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలు సాయంత్రం వేళల్లో ఉల్లాసంగా గడిపే విధంగా అద్భుతంగా నగరంగా మారుస్తామని అన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా ముందుకు సాగుతామని . సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని . ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని రెండు సంవత్సరాల కాలంలో ఇరవై కోట్లతో అభివృద్ధి చేశామని పదిహేను కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల యాభై లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఐబి పాత భవనాన్ని కూల్చివేసి నాలుగు కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టేపల్లి క్రాసింగ్ వరకు ఏడు కోట్ల యాభై లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. చిరు వ్యాపారులకు అరవై లక్షల రూపాయలతో నూతన షెటర్ల నిర్మాణం చేపట్టి అందించామన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన అంబేద్కర్ కాంస్య విగ్రహం. తన సొంత ఖర్చులు ఎనిమిది లక్షలు అయినా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద నూతన ఐలాండ్ నిర్మాణం చేపడతానని అలాగే మజీద్ చౌరస్తా నుండి గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణం సెంటర్ లైటింగ్ నిర్మాణం చేపడతానని తెలిపారు. ముఖ్యమంత్రి తో తనకున్న సాహిత్యం ద్వారా డైనింగ్ టేబుల్ పై కూర్చుని సంతకం చేపించి మరీ నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.





సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పదిహేను వార్డ్ కౌన్సిలర్ల ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పాత భవనాలను తొలగించి నూతన భవనాల నిర్మాణం చేపట్టి మైదానాన్ని అద్భుతంగా మలచి వర్షపు నీరును బయటికి వెళ్లేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉగాది అనంతరం శ్రీరాంపూర్ చౌరస్తా పూర్తిగా వెలుగులతో అద్భుతంగా మలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ చైర్మన్,పలువురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, పలు గ్రామాల సర్పంచ్ లు పలు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పదిహేను వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## జూకల్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ బేస్ బాల్ పోటీలు

**చిట్యాల ఫిబ్రవరి 9 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

జూకల్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ బేస్ బాల్ పోటీలు ఘనంగా నిర్వహించామని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివైఎస్ఓ చిర్రా రఘు హాజరై సాఫ్ట్ బాల్ బేస్ బాల్ క్రీడల గురించి మాట్లాడారు ఈ పోటీలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ మంచిక అభినవ్ వినయ్ కుమార్ సారధ్యంలో జిల్లాలోని 12 మండలాల నుంచి 200 మంది క్రీడాకారులు హాజరై వారి ప్రతిభను చాటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన విద్యాశాఖ ఏఎమ్ఓ పింగిలి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కప్ క్రీడల వలన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో పేరు రావడం శుభ పరిణామమని అన్నారు ఈ పోటీలలో గెలుపొందిన వారిని తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ బేస్ పోటీలకు పంపిస్తామని నిర్వాహకులు బండి ప్రసాద్ గాజర్ల శ్రీనివాస్ తెలియజేశారు ఈ క్రీడా పోటీలలో ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి బండి ప్రసాద్ నూకల లింగయ్య గాజర్ల శ్రీనివాస్ పూర్ణిమ సమ్మయ్య హేమలత కళ్యాణి సులోచన దొడ్డ శ్రీలత రాధికా రాణి స్వరూప సంఘ రఘుపతి హై స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



## సినిమా, నిర్మాణ రంగాల్లో స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ

ఆసక్తిగల అభ్యర్థులు ఫిబ్రవరి 20లోపు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 9: నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**



సినిమా మరియు నిర్మాణ రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపరచే లక్ష్యంతో స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ కోర్సులు అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు ఉచితంగా ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సినిమా రంగంలో సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ మరియు వాయిస్ ఓవర్ నైపుణ్యాలు, డిజిటల్ డిజైన్, సామాజిక మాధ్యమాల నిర్వహణ వంటి కోర్సుల్లో శిక్షణ అందించనున్నారు.అలాగే నిర్మాణ రంగంలో నిర్మాణ భద్రత, మెకానికల్, నిర్మాణ ఎలక్ట్రిషియన్, పర్యావరణ సంబంధిత అంశాలు, సర్వేయర్, సూపర్వైజర్, మెకానికల్ఎలక్ట్రికల్ప్లంబింగ్, ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రామ్ వంటి విభిన్న కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సినిమా రంగ కోర్సులకు పదో తరగతి ఉత్తీర్ణత, నిర్మాణ రంగ కోర్సులకు డిప్లొమా, ఐటీఐ లేదా బీటెక్ అర్హతలు ఉండాలని పేర్కొన్నారు. శిక్షణ హైదరాబాద్‌లోని కొండాపూర్ ప్రాంతంలో ఉన్న న్యాక్ అకాడమీలో నిర్వహించబడుతుందని తెలిపారు.ఈ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఆసక్తి గల వారు సమీకృత జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని గది నంబర్ 225లో ఉన్న జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధ్రువపత్రాలతో తమ పేర్లు ఫిబ్రవరి 20లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9963313318, 9000294176 నంబర్లను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు

# సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు పది కోట్ల రూపాయలు కేటాయించాలి

- భూక్య రవి నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఫిబ్రవరి 9.**



తెలంగాణ రాష్ట్రంలో ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహణ కోసం 10 కోట్ల రూపాయలను కేటాయించాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ విజ్ఞప్తి చేశారు.భారతదేశంలో సుమారు 10 కోట్లకు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ఏటా సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా ఈ జయంతి వేడుకలు జరుపుతోంది. ఈ ఏడాది వేడుకలకు 10 కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు.సేవాలాల్ జయంతి వేడుకలు జరిగే సమయంలో బంజారాలు తమ జాతి మనుగడ కోసం కొన్ని డిమాండ్లు నెరవేర్చాలని ఎన్నో ఏళ్ళుగా ప్రభుత్వాలను విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.అందులో ప్రధానంగా గోరబోలి బాషాను 8వ షెడ్యూల్లో చేర్చాలని,అలాగే ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతున్నారు.ఈ విజ్ఞప్తులను అటు కేంద్రం ఇటు రాష్ట్రం నెరవేర్చాలని ఈ మధ్య ప్రధాని నరేంద్ర మోడీ,సీఎం రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో గోరబోలి భాష మాట్లాడుతూ ఉత్సాహపరిచారన్నారు.అయితే వీరు బంజారాల కోసం ఇది చేశాం అది చేశాము అని చెబుతున్నారే తప్ప వారి చిరకాల కోరికలను నెరవేర్చడం లేదని,ఏ వర్గానికైనా సంక్షేమ పథకాలు ముఖ్యమే కానీ తమ జాతి గుర్తింపును భావితరాలకు అందించాల్సిన అవసరం ఉన్నదని,తెలంగాణ ప్రభుత్వం కొత్త సెలవులుగా రంజాన్, గురునానక్ జయంతిని ప్రకటించినట్టే సేవాలాల్ జయంతి రోజును కూడా సెలవుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని రవి నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడీ ఐక్యవేదిక బయ్యారం మండల అధ్యక్షులు జర్పుల శ్రీను,సాదు,సోమ్లా,మాన్య,భూక్య హరిరాం,కిషన్,రవీందర్,చిన్నస్,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లపై అధికారుల ముమ్మర తనిఖీ

## అధికారులకు ఘన స్వాగతం పలికిన ఆలయ ఈవో మరియు చైర్మన్

**అమీన్‌పూర్/ నేషనలిస్ట్ వాయిస్ :**

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి మహాశివరాత్రి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని భక్తుల కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఉన్నతాధికారుల బృందం సోమవారం నాడు క్షుణ్ణంగా పరిశీలించింది. ఆలయానికి విచ్చేసిన ట్రాఫిక్ ఎస్పీ, డీఎస్పీ, అమీన్‌పూర్ ఎంఆర్వో వెంకటేష్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మరియు సీఐ గారికి ఆలయ ఈవో శశిధర్, ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మరియు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం, అధికారులు అందరూ కలిసి జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయక కమిషనర్ చంద్రశేఖర్ జాతర పనుల పురోగతిని సమీక్షించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ ఎస్పీ మరియు డీఎస్పీ పార్కింగ్ స్థలాలను, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలను పరిశీలించారు. ఎంఆర్వో వెంకటేష్ గారు మరియు డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ గారు పారిశుధ్య పనులు, మంచినీటి సదుపాయం మరియు క్యూ లైన్ల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆలయ ఈవో మరియు చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు అధికారులకు, ఆలయ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, జిహెచ్‌ఎంసి సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.





# ఒక్క అవకాశం ఇవ్వండి

## నాయకురాలిగా కాదు సేవకురాలిగా పని చేస్తా

### మీ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

### 7వ వార్డ్ అభివృద్ధిని అద్భుతంగా చేసి చూపిస్తా

### 7వ వార్డు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి

### దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

కొల్లాపూర్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి. అభ్యర్థి దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమం అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిది అని ఈ సందర్భంగా అన్నారు. మున్సిపల్ ఎన్నికల రణభేరి మోగించి టిఆర్ఎస్ కార్యకర్తలతో వార్డు ప్రజలతో ఇంటింటి ప్రచారంలో జోరుగా దూసుకుపోతున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి. జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రతి ఒక్కరి ఆశీర్వాదం తీసుకున్న దండగుల్ల వెంకటమ్మ బండల వెంకటస్వామి. 7వ వార్డు ప్రజల నుంచి ఎనలేని ప్రజాదరణ తో ప్రజలు ఆశీర్వదిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గులాబీ జెండా రెపరెపలాడించాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఉత్త హామీలను నమ్మి మోసపోవద్దని ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పలని 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి ఈ సందర్భంగా అన్నారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో 7వ వార్డు సభ్యులు దండుగుల వెంకటమ్మ బండల వెంకటస్వామి, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు ఇన్చార్జి నాయకులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పెద్దపల్లి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు కాల్వ శ్రీరాంపూర్ నాయకుల పూర్తి మద్దతు

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 9: నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**

ఈ నెల 11న జరగనున్న పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు పూర్తి మద్దతు తెలుపుతూ కాల్వ శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు ఆదేశాల మేరకు ఈ ప్రచారం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ బంగారి రమేష్, ఉపసర్పంచ్ గోలి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ద్యాగేటి రామచంద్రం, ఎనగంటి రవి, అలాగే నాయకులు కల్వల శ్యామ్, జనగామ అన్వేష్, తాండ్ర సురేష్, గోవర్ధన్, నవీన్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారుల విస్తరణ, తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులే సరైన ఎంపిక అని వారు ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే విజయ రమణరావు ప్రజాసేవా దృక్పథంతో పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధిని కొనసాగించాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు.





# ఓటు కోసం నేతల పాట్లు

## ఎక్కడెక్కడో ఉన్న వారి కోసం ఆరా

## వచ్చేవారికి ఆఫర్లతో రప్పించే యత్నం

**నిజామాబాద్,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపాలిటీ ఎన్నికలకు ఒక్కరోజే సమయం ఉండడంతో ఓట్లు వేసే వారి గురించి అభ్యర్థులు ఆరా తీస్తున్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం వెళ్లిన వారిని రప్పించేందుకు రంగంలోకి దిగారు. బరిలో ఉన్న అభ్యర్థులు తమ వార్డులోని ఓటర్లు ఎక్కడెక్కడ ఉన్నారు.. ఎవరు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని ఆరా తీస్తూ వారిని ప్రసన్నం చేసుకునేందుకు పరుగులు పెడుతున్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు ఒక్క రోజే ఉండడంతో గెలుపే లక్ష్యంగా ఓటర్లను తమ వైపు తిప్పుకునేలా పలువురు అభ్యర్థులు హామీలతో పాటు ఆఫర్లు ఇస్తున్నారు. గంపగుత్త ఓట్లను రాబట్టేందుకు కులసంఘాలకు భారీగా తాయిలాలతో గాలం వేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణాల్లో ఓటర్లు వివిధ పనులో బీజీగా ఉంటుండడంతో అభ్యర్థులు తెల్లవారగానే ఓటర్ల ఇళ్లకు అభ్యర్థులు తమ అనుచరగణంతో కాలనీల్లోని పలువురి ఇళ్లకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న వాహనాల్లో ఆయా వార్డుల్లో ప్రధాన వీధుల్లో పర్యటిస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థుల గుర్తులతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ తమకే ఓటు వేయాలని ప్రాధేయపడుతున్నారు. ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ దేవుళ్ళు ఓటు వేసి ఎవరిని గెలిపిస్తారో వేచి చూడాల్సిందే. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో ఓటు కీలకం కానుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అభ్యర్థులు ఒక్కో ఓటు కోసం పడరాని పాట్లు పడుతున్నారు. అభ్యర్థులు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతీ ఓటు తమకే పడేలా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఓటరు జాబితాలో నమోదైన ఓటర్ల ఇంటింటికి అభ్యర్థులు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఉద్యోగాలు, ఉపాధి రీత్యా ఇతర పట్టణాలకు ప్రాంతాలకు వలస వెళ్లిన పట్టణ ఓటర్లను రప్పించేందుకు అభ్యర్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటరు జాబితాలో నమోదై స్థానికంగా ఉండని వారిని తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు. తమ మద్దతుదారులు ఎవరెవరు ఎక్కడ ఉన్నారనే వివరాలను సేకరించి వారితో రోజుకు ఒకసారైన మాట్లాడుతూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉంటే వారి వద్దకు తమ సన్నిహితులను పంపిస్తున్నారు. ఎన్నికల్లో తమకు ఓటు వేసే విధంగా వ్యక్తి గతంగా ముఖముఖీగా మాట్లాడిస్తున్నారు. ముగ్గురు, నలుగురు, అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు ఉంటే ప్రత్యేక వాహనాలు సమకుర్చేందుకు సిద్ధవుతున్నారు. ఒకరిద్దరు ఓటర్లు ఉన్నా వారు కోరితే వాహన సదుపాయం కల్పిస్తామని, లేదంటే రాకపోకలకు రవాణా ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు ముందుగానే అందిస్తామని చెబుతున్నారు. ఆలస్యం చేస్తే తమ పోటీదారులు వలస ఓటర్ల నుంచి ఎక్కడ మాట తీసుకుంటారోనని అప్రమత్తమవుతున్నారు. దీంతో ఎవరికివారు ముందుగానే వలస ఓటర్లను సంప్రదించి మాట తీసుకుంటున్నారు.

# 9వ వార్డ్ లో కిన్నెర కవిత సతీష్ కారు గుర్తుకు ఓటు వేయండి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

**తొర్రూరు ఫిబ్రవరి 09(నేషనలిస్ట్ వాయిస్)**

తొర్రూరు మున్సిపల్ పరిధి లో 9వ వార్డ్ అభ్యర్థి గా కిన్నెర కవిత సతీష్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు మాట్లాడుతూ 9వ వార్డ్ లో గతం లో చకిలేల అలివేణి నాగరాజు,మణిరాజ్ ఎంతో అభివృద్ధి చేశారని అందరికీ అందుబాటులో ఉంటూ ఈ సారి దయాకర్ రావు 9వ వార్డ్ లో మణిరాజ్ సహకారం తో కిన్నెర కవితా సతీష్ మీ కోసం,ఎపుడు,అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి సహకరిస్తాడని మీ కుటుంబ సభ్యులు వలె ఉంటాడని ఎవరిని ఇబ్బంది పెట్టే వ్యక్తిత్వం కిన్నెర కవిత సతీష్ ది కాదని 9వ వార్డు ప్రజలు ఆలోచించి ఒక మంచి నిర్ణయం తీసుకొని కారు గుర్తుకు ఓటు వేసి కెమెరా కవిత సతీష్ కుమార్ గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు నిమ్మల శేఖర్,, మారోజు నరేష్, తిరుపతి,దినేష్, కార్తీక్ సాయి తేజ,మరియు బి ఆర్ ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధికే ఓటు ప్రలోభాలకు నో ఎంట్రీ

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 9: నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి**



ఓటర్లు ఇప్పుడు చైతన్యవంతులయ్యారని, అభివృద్ధికి పట్టం కడుతూ ప్రలోభాలకు సమాధి కడుతున్నారని కట్కూరి సందీప్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలను తక్కువ అంచనా వేయడం నాయకులకు ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. ఓటుకు నోట్లు ఇచ్చి, కాళ్లు మొక్కితే ఓట్లు వస్తాయనుకోవడం భ్రమ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజలు రాజకీయ పార్టీలను పక్కన పెట్టి, తమ వార్డులోనే ఉండి తమను ఆత్మీయంగా పలకరించే, తమ సమస్యలను నేరుగా విని పరిష్కరించే నాయకుడిని మాత్రమే ఆదరిస్తున్నారని తెలిపారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించేటప్పుడు అభివృద్ధికే ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని కట్కూరి సందీప్ పిలుపునిచ్చారు. వార్డు అభివృద్ధికి నిరంతరం పనిచేసే నాయకుడిని ఎన్నుకున్నప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నాయకులు ప్రజలను తక్కువ అంచనా వేయకుండా, వారి ఆదరణ పొందేందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కరించే నాయకత్వానికే ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఓటు అనేది అమ్ముకునే వస్తువు కాదని, భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని ఓటర్లు గుర్తించాలని ఆయన కోరారు. ప్రలోభాలకు దూరంగా ఉండి, అభివృద్ధి దిశగా ఆలోచించి సరైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని తెలిపారు.

# పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడెలా చేస్తారు

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా మద్దతు మాకే

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధీమా

**ఖమ్మం,ఫిబ్రవరి9నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలో పదేండ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేనోళ్లు.. ఇప్పుడెట్ల అభివృద్ధి చేస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, అధికారంలో ఉన్నప్పుడు దొర పోకడ తప్ప పేదోల కష్టాలు తెలుసుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ప్రజాప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. పంచాయితీల్లో మద్దుత తెలిపనట్లే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రాజమద్దతు తమకు ఉందన్నారు. చివరి రోజు ఆయన సుగిగాలి పర్యటనలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేసీఆర్ వరి వేస్తే ఉరేనని చెప్పారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పండించే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు కూడా చెల్లిస్తున్నామన్నారు. 'ప్రస్తుతం ఉన్నది దొరల పాలన కాదు.. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల సంక్షేమ ప్రభుత్వం' అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు కూడా ఇవ్వకుండా కమిషన్ల కోసం రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టారని విమర్శించారు. మొదట విడతగా రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, ఏప్రిల్‌లో రెండో విడతతో పాటు మరో మూడు విడతల్లో ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గత సర్కార్ మూతపడ్డ కోళ్లఫామ్స్, రైస్‌మిల్లుల్లో హాస్టళ్లు ఏర్పాటు చేస్తే.. తమ ప్రభుత్వం మాత్రం రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తోందన్నారు.



# మహిళా సంఘం భవనానికి భూమి పూజా

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9**

రాజన్న సిరిసిల్ల జిల్లా....తంగళ్ళపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామపంచాయతీ &భారత్ నగర్ లో ఈజీఎస్ నిధుల ద్వారా మహిళ సమైక్య భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు కాగా భవన నిర్మాణానికి సర్పంచ్ చిట్యాల దేవేంద్ర-వెంకన్న గారి చేతుల మీదుగా. భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు,భాను, నాగరాజు,గ్రామపంచాయతీ పాలకవర్గం బిక్షపతి,శిరీష, ఏపిఎం చంద్రయ్య, సీసీలు బాలరాజ్, మహిళ సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

## ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9**



జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు (ఈ నెల 10 వ తేదీన మంగళ వారం) అలాగే పోలింగ్ రోజున (ఈ నెల 11 వ తేదీన బుధవారం) సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు జిల్లాలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 9**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 11న వేతనంతో కూడిన సెలవు మంజూరు!!

## - జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-09 నేషనలిస్ట్ వాయిస్**



ఫిబ్రవరి పదకొండవ తేదీన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వాణిజ్య, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దుకాణ, వాణిజ్య సంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు ఫిబ్రవరి పదకొండున బుధవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనం తో కూడిన సెలవు మంజూరు చేయాలని అన్నారు. ఫిబ్రవరి పదకొండున ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పంతొమ్మిది వందల ఎనభై ఎనిమిది చట్టం ప్రకారం యజమానులు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొబడతాయని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

# అభివృద్ధి ఆధ్యాత్మికం ఆదర్శం

## అంశాలే ప్రధానంగా ప్రచారం నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.

- అన్నీ తానై అభ్యర్థుల గెలుపు బాధ్యతలను భుజాన వేసుకుని చెమటోడ్చిన బండి సంజయ్

- శభాష్.... సంజయన్న....అంటూ వేనోళ్ల పొగుడుతున్న కార్యకర్తలు

- బండి సంజయ్ కష్టపడుతున్న తీరును చూసి ప్రశంసల జల్లు కురిపిస్తున్న కరీంనగర్ ప్రజలు..

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**






మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. ప్రధాన రాజకీయ పార్టీల ప్రచార సరళి, ఎన్నికల ఎజెండా, అభ్యర్థుల గెలుపు కోసం వేసే ఎత్తుగడలు వంటి అంశాలను పరిశీలిస్తే....అన్నింట్లోనూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అగ్రభాగాన నిలిచారు. ఈ ఎన్నికల్లో బండి సంజయ్ ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావిస్తూ ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తూ వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. మొదటిది అభివృద్ధి నినాదం... రెండోది ఆధ్యాత్మికం కాగా మూడో అంశం ఆదర్శవంతమైన పాలన. కరీంనగర్ కార్పొరేషన్ సహా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలన్నింటిలోనూ భారతీయ జనతా పార్టీ ప్రచారంలోనూ ముందంజలో ఉంది. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నీ తానై ప్రచారంతోపాటు అభ్యర్థుల గెలుపు బాధ్యతలను పూర్తిగా తన భుజాన వేసుకుని పనిచేశారు. ఒకవైపు ప్రచారం..మరోవైపు పార్టీ కార్యక్రమాలు...ఇంకోవైపు పోల్ మేనేజ్ మెంట్ సహా అన్నీ పనులు ఒంటి చేత్తో నిర్వర్తిస్తూ... ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పెద్దగా కష్టం లేకుండా చేయడంలోనూ బండి సంజయ్ అగ్రభాగాన నిలిచారు. ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ ఈసారి విభిన్న రీతిలో ప్రచారం నిర్వహించారు. హిందుత్వ నినాదాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తారని ప్రత్యర్థ పార్టీలు భావించారు. అందుకు భిన్నంగా పూర్తిగా అభివృద్ధి నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు... కేంద్రాన్ని ఒప్పించి మెప్పించి తాను తెచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధి పనులను ప్రతి మీటింగ్ లోనూ వివరిస్తూ బండి సంజయ్ మాటలకే పరిమితం కాలేదు... చేతల్లో చూపుతున్న అభివృద్ధి కాముకుడు అనే భావనను ప్రజలకు కలిగించడంలో సక్సెస్ అయ్యారు. ఇకో రెండో విషయాన్ని బండి సంజయ్ లో స్వతహాగా దైవ భక్తి, అధ్యాత్మిక చింతన ఎక్కువ. ప్రజల్లో అధ్యాత్మిక చింతన పెంపొందించాలనే ఉద్దేశంతో ఎన్నికల ప్రచారంలో ప్రతి కాలనీ, డివిజన్ లో ఎక్కడ ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదో...వాటిని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. అదే సమయంలో ప్రజలు ఎక్కడ ఆలయం కావాలని కోరితే... అక్కడ నూతన ఆలయాలను నిర్మిస్తానని కూడా హామీ ఇవ్వడం గమనార్హం. ఇక మూడో విషయానికొస్తే కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ తోపాటు ఆయా మున్సిపాలిటీల్లో ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే....అవినీతి, కబ్జాదారుల అంతు చూస్తానని, కరీంనగర్ ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తానని చెబుతూ వచ్చారు. అవినీతికి, భూకబ్జాలకు తావు లేకుండా కరీంనగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన పాలన అందించే బాధ్యత తీసుకుంటానంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. మొత్తంగా బండి సంజయ్ ఎంచుకున్న ఈ మూడు అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. సంజయ్ ఎక్కడ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించినా తండోపతండాలుగా తరలివచ్చారు. మండు టెండలోనూ ఓపికగా సంజయ్ ప్రసంగాలను ఆసక్తితో వింటూ...చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం. మరోవైపు సంజయ్ ప్రచార సరళి, ఎన్నికల ఎత్తుగడ దెబ్బకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయాయి. అటు ప్రచార సరళిలో, ఇటు ఎన్నికల ఎత్తుగడలో పూర్తిగా వెనుకబడిపోయారు. ప్రధాన పార్టీల ముఖ్య నేతలు సైతం ఏం చేయాలో తెలియక నిశ్చేష్టులైపోవడం గమనార్హం. ఇక అభ్యర్థుల విషయానికొస్తే... వర్గ పోరుతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాలు పూర్తిగా దెబ్బతీసే ప్రమాదం ఏర్పడింది. ముఖ్య నేతలంతా తమ అనుచరుల గెలుపుకే పరిమితమవుతూ...ఇతర డివిజన్లలో పోటీ చేస్తున్న అభ్యర్థులనూ పట్టించుకున్న దాఖలాల్లేవు. అధికారంలో ఉన్నంత కలం పార్టీ ఫిరాయింపులకు పెద్ద పీట వేసిన బీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఫిరాయింపులే తలనొప్పులుగా నిలిచాయి. మున్సిపల్ ఎన్నికలకు ముందే ఆ పార్టీ నుండి పలువురు మాజీ కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థుల్లో చాలా ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళుతూ... తమకు ఓటేయాలని, గెలిచిన తరువాత తాము కూడా బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరుతామంటూ ఓటర్లకు చెబుతూ ఓట్లను అభ్యర్థించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇక బీజేపీ విషయానికొస్తే... అభ్యర్థుల గెలుపు బాధ్యతలను పూర్తిగా తన భుజాన వేసుకుని ఎన్నికలను ఒంటి చేత్తో నడిపించారు. పార్టీ కండువాలు, టోపీలు, కరపత్రాలుసహా ప్రచార సామాగ్రి మొత్తాన్ని తానే అభ్యర్థులకు పంపించారు. పార్టీ కార్యక్రమాలకు అయ్యే ఖర్చునంతా తానే భరించారు. బీజేపీ పక్షాన పోటీ చేసిన అభ్యర్థుల్లో 90 శాతం మంది పేద, మధ్య తరగతి వారే. రాష్ట్రంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, పదవుల్లో కూడా లేకపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. కుటుంబ నిర్వహణే కష్టంగా ఉన్న అభ్యర్థులు కుటుంబాలు చాలా ఉన్నాయి. అలాంటి వారందరికీ ఎన్నికలకు అవసరమైన ఆర్థిక సాయాన్ని కూడా స్వయంగా బండి సంజయ్ అందించారు. కొంత మంది అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు అవసరమైన డిపాజిట్ సొమ్మును కూడా బండి సంజయ్ పంపించడం గమనార్హం. ఎన్నికల ప్రచార వ్యవధి తక్కువగా ఉండటంతో పొద్దున్నే 6 గంటలు మొదలు రాత్రి 10 గంటలదాకా వారి గెలుపు కోసం కాలికి బలపం కట్టుకుని గల్లీ గల్లీలోనూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచార సమయం ముగిసిన తరువాత సైతం పోల్ మేనేజ్ మెంట్, మరుసటి రోజు పార్టీ కార్యమాల నిర్వహణపై కసరత్తు చేస్తూ ప్రతి గడప గడపకూ బీజేపీని తీసుకెళ్లడంతోపాటు ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో బీజేపీ గెలుపు తథ్యం అనే వాతావరణం కల్పించడంలోనూ బండి సంజయ్ వందకు వంద శాతం సక్సెస్ అయ్యారని రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టు వర్గాలు చెప్పడం గమనార్హం. ఏ విధమైన బ్యాక్ గ్రౌండ్ లేని, రాజకీయ అనుభవం లేని, పార్టీ జెండా పట్టకుని పనిచేసిన కార్యకర్తలను పార్టీ అభ్యర్థులుగా బరిలో వారి గెలుపు కోసం బండి సంజయ్ పడుతున్న తపన, చెమటోడుస్తున్న తీరును చూసి కరీంనగర్ ప్రజలంతా "రాజకీయ నాయకులు సాధారణంగా తాము ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే సమయంలో మాత్రమే కార్యకర్తలను వాడుకుని ఎన్నికలయ్యాక పట్టించుకోరు. బండి సంజయ్ మాత్రం తన గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలందరినీ గుర్తు పెట్టుకుని వారికి ఒకవైపు ఆర్థిక సహకారం చేస్తూనే, మరోవైపు ఆ కార్యకర్తలను సర్పంచ్, కౌన్సలర్, కార్పొరేటర్ టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా వారి గెలుపు బాధ్యతను సైతం తన భుజానా వేసుకుని రాత్రింబవళ్లు కష్టపడుతున్న తీరు అద్భుతం. కార్యకర్తలపట్ల ఇంతటి ప్రేమ, బాధ్యత కలిగిన లీడర్ ను మేము ఇంతకు ముందెన్నడూ చూడలేదు... ఇక భవిష్యత్తులోనూ చూస్తామనే నమ్మకం లేదు... శభాష్ సంజయ్"అంటూ వేనోళ్ల చర్చించుకోవడం గమనార్హం.

# 10వ వార్డులో కారు గుర్తు జోరు - హస్తం గుర్తు బేజారు

- 10వ వార్డ్ లో జెట్టు స్పీడ్ లో దూసుకుపోతున్న కారు గుర్తు
- అర్ధరాత్రి పిలిచినా అందుబాటులో ఉండే గుణం!
- 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుట్టపాగ రాముడు

**కొల్లాపూర్ నియోజక వర్గం నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పదో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి పుట్టపాగ రాముడు విస్తృత ప్రచారం కార్యకర్తల మధ్య నిర్వహించారు. ప్రతి మహిళ ప్రతి ఒక్క యువకులు ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్న తీరు చూస్తే వర్ణాతీతం ఎంతో సంతోషము అత్యధిక ఓట్లతో గెలుపు వాతావరణం లో కన్పిస్తుంది. నిరంతరం ప్రజల మధ్యే ఉండే వ్యక్తి. యువతకు స్పూర్తినిచ్చే క్రమశిక్షణ. వార్డ్ సమస్యలపై స్పష్టమైన విజన్. పార్టీ రాజకీయాలకు అతీతమైన అభివృద్ధి. 10వ వార్డ్ ఉన్న ప్రతి ఒకరిని కుటుంబ సభ్యులు లాగా కలుపుకుపోయే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తితో, ధైర్యంతో ఉండే మనస్తత్వం, 10వ వార్డ్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అలాగే 10వ వార్డ్ అభివృద్ధి చేయాలని సంకల్పంతో, పుట్టిన గల్లి నన్ను 10వ వార్డ్ అభ్యర్థి పుట్టపాగ రాముడు గారిని ప్రజలు ప్రతి ఒక్కరు గడప గడప నన్ను గుర్తుపడతారని, కష్టపడే వ్యక్తి అని, నమ్మకంతో 10వ వార్డ్ ప్రజలు మన గల్లీ బిడ్డని గెలిపిద్దాం - 10వ వార్డ్ అభివృద్ధి చేసుకుందాం గెలిపించుకుందాం! నినాదంతో ముందుకు వెళుతున్న 10వ వార్డు మహిళలు ప్రజలు యువకులు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పుట్టపాగ రాముడు, వార్డు ఇన్చార్జి కాటం జంబులయ్య, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధికి పట్టం కట్టి ఆశీర్వదించండి!!

## - పదిహేనవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి

## - గాదాసు మంజుల రవీందర్

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-09 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పదిహేనవ వార్డులో జోరుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాదాసు మంజుల రవీందర్ మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా విజయం వైపు అడుగులు వేస్తూ ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తి అని అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను తెలుసుకొని ఉత్సాహంగా ముందుకు వార్డు ఓటర్లు, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని కాలనీలో సమస్యలు, ముఖ్యంగా సిసి రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ ఒక్క అవకాశం ఇవ్వాలని పదిహేనవ వార్డు సభ్యునిగా మీరందరూ స్పందించి చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. చేతి గుర్తుకు ఓటు వేస్తే జీవితాంతం సేవ చేస్తానని ఈ ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూసాల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పురం హరికిషన్ రావు, నరసయ్యపల్లి సర్పంచ్ తిరుమల్ రావు, ఓదెల దేవస్థానం కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఆవుల శివ, బుర్ర సురేష్ గౌడ్, సాగర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656